హైదరాబాదు ఎడిషన్

304961.

HYDERABAD EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

1898 నుండి ప్రసిద్ధి గాంచినది
పండితులు
డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు - బలమునకు
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ 100 జి.ఎన్.రోడ్ మదరాసు,17

ఉదయం *

హైదరాబాదు
ఆదివారం
8-2-1976

THE ANDHRA PATRIKA
Regd.H/HD.231

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

సంపుటం: 62
సంచిక: 303
పుటలు : 8
వెల: 25 పైసలు

రవీదర్బార్ బత్తి
ఎల్లప్పుడు
Ravi Darbar
వాడండి.

తమిళనాడు సమస్యల పరిష్కారానికి కేంద్రంలో ప్రత్యేక విభాగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: తమిళనాడు రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించటానికి దేశీయాంగశాఖలో ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయబడింది. రాష్ట్రంయొక్క అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిని అమలు జరపటానికి ఆ విభాగం చర్యలు తీసుకుంటుంది.

నిర్ణయాలు తీసుకోవటం అవసరమైన విషయాలలో కేంద్రమంత్రిత్వశాఖలు, విభాగాలతో సరాసరి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపవలసినదిగా దేశీయాంగ శాఖ తమిళనాడు ప్రభుత్వానికి సలహా యిచ్చింది.

తమిళనాడుకు సంబంధించిన కేంద్ర జాబితా క్రిందకు వచ్చే విషయాలనే గాకుండా రాష్ట్ర జాబితా క్రిందకు వచ్చే విషయాలను కూడా తమ తమ రంగాలకు సంబంధించి సంతవరకు చూడవలసిందిగా కేంద్రమంత్రిత్వ శాఖలను కూడా దేశీయాంగ శాఖ కోరింది.

1976—77 తమిళనాడు బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం లూనెల మధ్యన దేశీయాంగశాఖకు సంపుతుందని తెలుస్తోంది.

తమిళనాడుకు సంబంధించి రాష్ట్ర జాబితా క్రిందకు వచ్చే బిల్లును, పార్లమెంట్‌లో ప్రశ్నలవంటి ప్రభుత్వ కార్యక్రమాలన్నిటిని కేంద్ర మంత్రిత్వ శాఖలు చూస్తాయి.

తమను చూడవచ్చిన ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయినుల బృందంతో సంభాషిస్తున్న ప్రధాని శ్రీమతి గాంధీ.

చైనా తాత్కాలిక ప్రధానిగా హువాకువో ఫెంగ్

పెకింగ్, ఫిబ్రవరి 7: చైనా ఉప ప్రధాని, పౌర భద్రతా శాఖ మంత్రి శ్రీ హువాకువో—ఫెంగ్ తాత్కాలికంగా ప్రధానమంత్రిగా నియమితులైనారని అధికారవర్గాలవారు నేడిక్కడ వెల్లడించారు.

దేశాధ్యక్షుడు మావో ఆదేశం ప్రకారం ఈ నియామకం జరిగిందని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పత్రిక తెలిపింది. రాష్ట్ర, నగర స్థాయిలో పౌరి నాయకులకు ఆ విధంగా సమాచారం తెలియ జేయబడింది. అధికారం కోసం క్రుమ్ములాడు కుంటున్న మోడరేట్స్, రాడికల్స్, ఈ రెండు వర్గాలకు మధ్యస్థంగా సమస్థాయిలో వుండగలవన్న భావంతో ఈ నియామకం జరిగిందని ఈ పత్రిక వ్రాసింది.

పార్లమెంటరీ ప్రభుత్వమే ఉంటుంది: శ్రీగోఖలే

పాట్నా, ఫిబ్రవరి 7: సంఘీభావాభివృద్ధి ఉపకరించే సాధనంగా రాజ్యాంగాన్ని సవరించాలనే విషయమై దేశంలో బహు జనాభిప్రాయం వెల్లడైంది. ఇలాంటి సవరణలు దేశంలో అన్ని వర్గాల ప్రజలు నిష్పాలంగా చర్చించిన అనంతరమే జరగాల్సి ఉంది. అని కేంద్ర న్యాయశాఖమంత్రి శ్రీ హెచ్.ఆర్. గోఖలే రెండు రోజులపాటు జరుగనున్న న్యాయవాదుల సదస్సును ప్రారంభిస్తూ తెలియచేశారు.

రాజ్యాంగం న్యాయవాద వృత్తిలో ఉన్న వారికిగాని, మేధావి వరాసికిగాని ప్రత్యేకించి సంబంధించిన విషయంకాదు. అది మొత్తం జాతి అంతటికి జీవిత సత్యాలను నిత్య జీవితంలో ఎదుర్కొనే సామాన్య ప్రజలు కూడా దానిని ఏవిధంగా సవరించాలో సూచించవచ్చు అన్నారాయన.

రాజ్యాంగ సంబంధమైన, న్యాయసంబంధమైన ఇతర సున్నిత విషయాలు జోలికి పోకుండా, పార్లమెంటుకు ప్రసాదించిన సర్వాధికారాన్ని ఎవరూ కాదనడానికి వీలు లేకుండా చూడాల్సిఉంది అని ఆయన వివరించారు.

"కొందరు రాజ్యాంగాన్ని సవరించాలన్న విషయంపీద దుష్ప్రచారం చేస్తున్నారు. పార్లమెంటరీ విధానానికి బదులుగా అధ్యక్ష పాలన విధానాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వం రాజ్యాంగాన్ని సవరించబోతోందని ప్రజలలో వీరు అపోహ సృష్టిస్తున్నారు" అని ఆయన పేర్కొన్నారు. "ఇది శుద్ధ అబద్ధం. ప్రజలను తప్పుదారి పట్టించే ఉద్దేశంతో ఈ ప్రచారం కొనసాగుతోంది. పార్లమెంటరీ ప్రభుత్వ విధానాన్ని కాదనే ఉద్దేశం లేనే లేదు. రాజ్యాంగాన్ని కొన్ని సందర్భాలలో సవరించాల్సివచ్చినా, పార్లమెంటరీ ప్రభుత్వం కొనసాగాలనే ప్రాతిపదిక సిద్ధాంతంలో మార్పు లేదు" అని శ్రీ గోఖలే చెప్పారు.

అధ్యక్ష పాలనా విధానం మన దేశానికి ఏవిధంగానూ పనికిరాదు. అందుకనేక కారణాలున్నాయి అని అన్నారు. అలాంటి పద్ధతి అమలులోవున్న అమెరికా, ఫ్రాన్సులో ఎన్నో చిక్కులు ఎదురైనాయి. భారత్ వంటి విశాలమైన దేశం ఆ పద్ధతి అనుసరిస్తే అంతకంటే ఎక్కువ చిక్కులు నెదుర్కోవాల్సివస్తుంది అని ఆయన వాదించారు.

స్వతంత్రమైన న్యాయవిభాగం కావాలన్నదే ప్రభుత్వంయొక్క దృఢమైనవిశ్వాసం అయితే అభివృద్ధిదాయకమైన చట్టాలను న్యాయస్థానాలు రద్దు చేయకుండా చూడాలి. దేశాభివృద్ధికి అడ్డంకులు సృష్టించకుండా న్యాయ విభాగం పని చేయాలి అన్నారాయన.

సామాన్య ప్రజలు "తేలికగా, త్వరగా, వీలయినంత చౌకగా "కోర్టులకు నిష్పక్షంగా వీలు కల్పించే విధంగా న్యాయ సంస్కరణలు జరగాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి వక్కాణించారు. త్వరగా న్యాయం జరిగేందుకున్న అడ్డంకులు తొలగిపోయేందుకు ఇది అవసరం. ఇది జరగనినాడు మన న్యాయ విధానం దాని బరువుతో అదే క్రుంగిపోతుంది అని చెప్పారు.

బీహార్ న్యాయ సహాయ మండలిని సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ వి. ఆర్. కృష్ణ అయ్యర్ ఈ సదస్సులోనే ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, సమాజంలోని కల్మశాన్ని తొలగించడానికి ప్రజల ఆర్థిక స్థితితోపాటు, న్యాయం కూడా త్వరగా లభించే స్థితి ఏర్పడాలి అన్నారాయన.

డి.ఎం.కె. కి ఎం.పి. రాజీనామా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: లోక్‌సభ సభ్యుడు శ్రీ ఇ. ఆర్. కృష్ణన్ డి. ఎం. కె. పార్టీకి రాజీనామా యిచ్చారు.

ఆయన యీవిషయాన్ని సభాపతికి తెలియజేస్తూ, తాము ఇండిపెండెంట్ సభ్యుడుగా వుండదలచామన్నారు. తమ రాజీనామా విషయం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నెడుంజెళియన్‌కు కూడా తెలియ జేశారు.

స్వయం ఉపాధి పథకంద్వారా యువ ఇంజనీర్లకు ప్రోత్సాహం
ముఖ్యమంత్రి శ్రీ జలగం వివరణ

(స్వకీయ విశేషము)

తిరుమల, ఫిబ్రవరి 7: యువకులైన ఇంజనీర్లు ఉద్యోగాలుదేసి బాగ సంపాదించాలనే ధ్యేయంలో కాకుండా స్వయం ఉపాధి పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి పైకి రావాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇక్కడ 'వోల్టాక్ ఎలెక్ట్రోనిక్ ఇండస్ట్రీస్' అనే సంస్థకు శంకుస్థాపన చేస్తూ అన్నారు.

ఇక్కడకు సమీపములోని గాజులమాంక్యం వద్ద నలుగురు ఇంజనీరింగు పట్టభద్రులు కలిసి సంస్థను నెలకొల్పుతున్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ—రాష్ట్రంలో పరిశ్రమలను అభివృద్ధి చెయ్యడానికి ప్రభుత్వం అనేక అవకాశాలను కలిగిస్తున్నది. అధికంగా సహాయపడుతూ ముడిసరుకు, యంత్ర సామగ్రి మొదలైన వాటిని సరఫరా చెయ్యడంలో కూడా సహకరిస్తున్నది. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలకు విద్యుచ్ఛక్తిలో 25 శాతం రిబేటు ఇస్తున్నారు. ప్రభుత్వం 15 శాతం సబ్సిడీ ఇస్తున్నది. నేనుకు చెందిన ప్రాంతాలను పారిశ్రామికంగాను పైకి తీసుకురావడానికి ప్రభుత్వం చేసే సహాయాన్ని ఇంజనీర్లు పూర్తిగా వినియోగించు కోవాలి అని అన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు కేంద్రం రు. 156 లక్షలు సబ్సిడీ యిచ్చిందని సభకు అధ్యక్షత వహించిన పిడగ్న్యాడీ శాఖ మంత్రి శ్రీ చనువోలు వెంకటరావు వెల్లడించారు.

ఇతర రాష్ట్రాలలో నివసిస్తున్న తెలుగు ప్రజల పిల్లలవిద్యా సౌకర్యం కోసం రాష్ట్ర ప్రభుత్వంపాఠశాలలను ఏర్పాటు చెయ్యడానికి నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీజలగం వెంగళరావు వెల్లడించారు.

స్థానిక పద్మావతి స్త్రీల కళాశాల వార్షికోత్సవంలో మాట్లాడుతూ ఇటువంటి విద్యాసంస్థల నిర్వహణకు ఆయా ప్రాంతాలలో ప్రజలు మూడింట ఒక వంతు వాటా ధనాన్ని సేకరించినట్లయితే, రాష్ట్రం ఒక వంతు కేటాయిస్తుందని మూడవ వంతుగా తిరుమలం తిరుపతి దేవస్థానం భరించడానికి నిర్ణయమైనదని ఆయన చెప్పారు.

సమీపభవిష్యత్ లో తిరుపతిలో మహిళల విశ్వవిద్యాలయం ఏర్పడవచ్చునన్న ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.

ఫిక్సెడ్ డిపాజిట్లలో దేవాలయాల డబ్బు

ఫిక్సెడ్ డిపాజిట్లలో పెట్టుబడి చేసేందుకు తగినంత డబ్బును కేటాయించకపోతే టి. టి. డి. , యితర దేవాలయాల వార్షిక బడ్జెట్‌లను ఆమోదించవద్దని దేవాదాయ శాఖను కోరుతామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న టి. టి. డి. పరిపాలనా కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేస్తూ చెప్పారు. టి. టి. డి. కనీసం రు. 2 కోట్లు అయినా ఫిక్సెడ్ డిపాజిట్లలో పెట్టుబడి చేయాలని ఆయన కోరారు.

సభకు మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణ రాజు అధ్యక్షత వహించారు.

తిరుపతిలో శ్రీ పద్మావతి మహిళల పాలిటెక్నిక్‌కు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం జరిపారు.

తిరుపతిలో శ్రీ పద్మావతి. వెంకటేశ్వర క్రీడా స్థలాల సముదాయానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

దేశవిదేశాలలో లక్షలు సేకరించిన సంస్థపైదాడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: విదేశీ సంస్థలు తదితర మార్గాలనుంచి లక్షల కొలది డబ్బు సేకరించిన సంస్థ ఒకదానిని ఆదాయంపన్ను శాఖ నిఘావిభాగంవారు ఇక్కడ కనుగొన్నారు.

ఇక్కడా, బీహారులోను ఉన్న దీని కార్యాలయాలను వీరు సోదా చేయగా దేశంలోను, విదేశాలనుంచి వివిధ విధాలుగా ఈ సంస్థకు లక్షలాది రూపాయలు అందినట్లు బయటపడింది. గ్రామీణాభివృద్ధి కార్యకలాపాలలో పాల్గొంటున్నందున తన ఆదాయం మీద పన్ను మినహాయింపు సౌకర్యాన్ని ఈ సంస్థ పొంది ఉన్నప్పటికీ, దీని కార్యకలాపాలన్నీ ఇలాంటి ధర్మకార్యాలనే పరిమితం కాలేదని అధికారులు గుర్తించారని ఆదాయంపన్ను శాఖవారు విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటన తెలియచేస్తోంది.

దీని కార్యాలయాల పాదాలో నేరాన్నిబుజాపేసే లెక్కల పుస్తకాలు, పత్రాలు వీరికి పట్టుబడ్డాయి. 10 బాంకు లాకర్లున్నట్లు కనిపెట్టి వాటికి సీళ్లు వేయడం జరిగింది. టొంగ కంపెనీల పేర్లతో లెటర్ హెడ్‌లు లభించాయి. దాదాపు రు. 18 లక్షలు వివిధ బాంకులలో ఫిక్సెడ్ డిపాజిట్లలో ఈ సంస్థ పేరున ఉన్నాయి. అయితే ఇందుకు సంబంధించి ఆదాయం పన్నుశాఖ నుంచి తీసుకోవలసిన అనుమతిని వీరు పొందిఉండలేదు.

ఢిల్లీలో 20 చోట్ల, బీహారులోని ముజఫర్‌పూర్, మాంఘీర్ జిల్లాలలోను ఈసోదాలు కొనసాగాయి.

ఉస్మానియా బి. ఏ. పార్టు-2 ఫలితాలు: 5-వ పేజీలో

లంచంపట్టిన డిప్యూటీ రిజిస్ట్రారుకు శిక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 8: అమలాపురం సహకార సంఘాల మాజీ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ కె. రామజోగేశ్వరరావుకు ఒక అవినీతి కేసులో రెండు సంవత్సరాల కఠిన జైలు శిక్ష, మరో అవినీతి కేసులో రెండు సంవత్సరాల కఠిన జైలు శిక్ష, రు. 1000ం జరిమానాను స్థానిక అవినీతి నిరోధక ప్రత్యేక జడ్జ్ విధించారు.

ఈ రెండు శిక్షలు ఒకేసారి అనుభవించాలి. జరిమానా చెల్లించని పక్షంలో మరో ఆరునెలల కఠిన జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.

ఎన్నికల పిటీషన్‌ను అనుకూలంగా పరిష్కరించడానికి క్రిస్ చింతలపూడిపాలెం సర్పంచు శ్రీ ఆర్. నాగేశ్వరరావు నుండి రు. 250 ల లంచం అడిగి తీసుకున్నారని ఆయన పై నేరం ఆరోపించబడింది.

టాక్సీల దొంగతనం: వృద్ధుని అరెస్టు

బొంబాయి, ఫిబ్రవరి 7 : నిలుపకూడని చోట నిలిపిన ఒకటాక్సీని అలవాటు ప్రకారం బొంబాయి పోలీసులు అక్కడ్నుంచి తొక్కుపోగా ఆ టాక్సీ నారి కో కథ చెప్పింది.

టాక్సీ స్వంతదారు ఎవరో తెలుసుకోడానికి ఆరా ప్రారంభించగా ఆ టాక్సీకి పుస్త పర్మిట్ దొంగ పర్మిట్ అని తేలింది. పర్మిట్ నెంబరు ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో ఈ బండికి సంబంధించి పుస్త వివరంతో సరిపోలేదు. దానితో పోలీసులు ఈ కేసు దర్యాప్తు మొదలు పెట్టారు. అసైన తేలిన కథ ఇదీ:

ఒంగ్రకాశ్, దేవ్ నారాయణ రాయ్ అనే 55 ఏళ్ళవ్యక్తి ఈ ప్రకారంగా టాక్సీలు దొంగతనం చేస్తున్నాడట. దొంగిలించిన టాక్సీని దొంగ పర్మిట్లతో కొంతకాలం నడిపేవాడు. సంవత్సరాంతంలో లోన్. టి. వో. డగ్గిర డ్రైయిర్సు తీసుకోవలసి వచ్చినపుడు బండిని పోలీసుకాలీ పూడలిని నిఘాగాలు గనూ, తుక్కుగానూ అమ్మేస్తాడట. పోలీసులు ఈ వ్యక్తిని అన్వేషించి పట్టుకున్నారు.

పేదదేశాలకు సహాయనిధి

రోమ్, ఫిబ్రవరి 7 : పేదదేశాలకు ఆహారం సమకూర్చుకోవడంలో సహాయపడేందుకుగాను 1.25 బిలియన్ డి.ఎస్.ఆర్.ఎస్.లతో నిధిని ఏర్పాటు చేయడానికి సూత్రప్రాయంగా 73 పారిశ్రామిక, చమురు ఉత్పత్తి దేశాలు ఆమోదించాయి.

ఈ దేశాల తరపున వెలువడిన ప్రకటనలో వ్యవసాయాభివృద్ధికి అంతర్జాతీయ నిధి ఏర్పాటు చేయడంలో మిగిలి వున్న సమస్యలను పరిష్కారం చేసినట్లు తెలుపబడింది. సమితి కార్యదర్శి శ్రీ వాల్డ్‌హెయిం త్వరలో నివేదించి నిధి ఏర్పాటుకు సంబంధించిన సమాదేశం జరిపించమని కోరగలమని ఈ 73 దేశాలు స్పష్టం చేశాయి.

విజయవాడ డివిజన్లో 15 నుంచి కొత్తరైళ్లు

హైదరాబాదు, ఫిబ్రవరి 7: కార్మికుల్ప్రయాణీకుల ఆదరాలు తీర్చేందుకుగాను ఈనెల 15 వ తేదీనుంచి విజయవాడ డివిజన్లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు రెండు ప్రవేశపెడుతోంది. కొన్ని రైళ్లను మరి కొంతదూరం పొడిగిస్తోంది. కొన్నింటివేళలు మారుస్తోంది. కొన్ని రైళ్ల మరికొన్ని చోట్ల ఆగేలాగు ఏర్పాటు చేయబోతోంది.

హైదరాబాద్ వాతావరణం

హైదరాబాదు, ఫిబ్రవరి 8:— జంటనగరాల వాతావరణం నిన్న ఈవిధంగా వుంది.

గరిష్ఠ	ఉష్ణోగ్రత	27 సె.
కనిష్ఠ	"	12 సె.
గాలిలో తేమ		17 శాతం.

బృందావన్ సేవింగ్స్ యూనిట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
రిజిష్టర్డ్ ఆఫీస్ నెం. 3-4-74, బాగ్ లింగంపల్లి,
రాఘవేంద్రస్వామి దేవాలయంవద్ద, హైదరాబాద్—27. గ. రి. నెం. 216.
త్వరలోనే ఈ దిగువ కేంద్రాలలో తెరువబడు బ్రాంచీలు :
విజయవాడ, మచిలీపట్నము, గుడివాడ, గుంటూరు, నర్సారావుపేట, కర్నూల్, మహబూబ్‌నగర్, గద్వాల్, వనపర్తి, నిజామాబాద్, నారాయణపేట్, మఖ్తల్, నిర్మల్, వరంగల్, తాండూరు, వికారబాద్.
పై బ్రాంచీలలో పనిచేయుటకు మానేజర్లు—16, క్లార్కులు—కం—క్యాషియర్లు—30, బిల్ కలెక్టర్లు—32, ఏజంట్లు, పనివారకులు — 80, ((స్త్రీలు, పురుషులు) కావలెను.
క్యాండిడేట్లు 10 రోజులలో పై అడ్రసులో సంప్రదించండి. లేదా కంపెనీ అప్లికేషన్ ఫారములకు రు. 2.50 ఎం. ఒ. లేదా స్టాంప్ ఆర్డర్ ద్వారా పంపండి.
మేనేజింగ్ పార్టనర్.

మీకు కావలసిన
"ట్యుబాకో క్యూరో మీటర్సు" కు
ఈ క్రింది చిరునామాకు వ్రాయండి.
SHA DHARAMCHAND MULTANMALL
120, Nainyappa Naicken Street,
MADRAS - 3

నిర్యాణము
మా తల్లి
శ్రీమతి చేబ్రోలు మహాలక్ష్మి గారు
(వయసు 96 సంవత్సరములు)
26-1-1976 వ తేదీన స్వర్గస్థులయినారు.
9-2-1976వ తేదీ గుంటూరు, స్థంభాలగడువు నందు పెద్దకర్మ జరుపబడును.
ఇట్లు కుమారులు :
చేబ్రోలు చలమయ్య, చేబ్రోలు వెంకటరత్నం
చేబ్రోలు రామయ్య, చేబ్రోలు హనుమయ్య
కుమార్తెలు, కోడళ్లు, మనుమలు, మనుమరాండ్రు
ముని మనుమలు, ముని మనుమరాండ్రు.

ఆంధ్ర ప్రేక్షక లోకానికి స్వర్గీయ చక్రపాణి అందించిన తుది కానుక
కథా రచనలో మేటి, చిత్ర నిర్మాణంలో తనకు తానే సాటి
సరసతకు సౌజన్యానికి నిధి, విజయా సంస్థకు సారథి
చిరస్మరణీయుడు మా చక్రపాణిజీ.

"పెళ్లి చేసి చూడు", "మిస్సమ్మ", "గుండమ్మ కథ" వరవడిలో సజీవ పాత్రలమధ్య
సహజంగా వచ్చే సన్నివేశాలతో శ్రుతిమించని - అతిమధురమైన హాస్యంతో
వినోదాల విందు చేసే
రాజేశ్వరీ విలాస్ కాస్టింగ్స్
విజయా వారి రంగుల చిత్రం త్వరలో వస్తుంది!

హైదరాబాద్ టెలిఫోన్స్

హింట్లో అచ్చువేయబడిన డిసెంబరు 1975 టెలిఫోన్ డైరెక్టరీ ఏప్రిల్ 1976 ఫిబ్రవరి 9వ తేదీ నుండి టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి (వ్రింబోరు) నందు కనెక్షనుకు లభించును. కాబట్టి హింట్ డైరెక్టరీ కావలెనని కోరు నందాదారులందరు, తమ పేర్లను ప్రచురణలు కాకపోతే—అది హింట్‌లో ఉన్నా లేక ఇంక్లూడులోవున్నా సరే, దానిని వారును చేస్తూ తపుకు చెందిన ఆయా ఎక్స్‌ఛేంజీలనుండి హింట్ డైరెక్టరీ పొందవచ్చును.

హింట్ డైరెక్టరీ తీసికొన్నవారికి, ఇంగ్లీషు కాపీ మాత్రము ఉచితంగా యివ్వబడును.

డిస్ట్రిక్టు మేనేజరు టెలిఫోన్స్
హైదరాబాద్—30.

మరు చిరునవ్వుతో కానగలిగే ధరలలో గల
సుధ ఆభరణములు
ధరించండి!
సుధగోల్డు కవరింగ్ ఇండస్ట్రీస్. REGD.
P.B.నెం 60. మచిలీపట్నం.1

తాడిపత్రి మునిసిపాలిటీ

ప్రకటన

1965 వ. సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము నందలి సెక్షనులు 81 మరియు 85 ననుసరించి తాడిపత్రి మునిసిపల్ ఏరియాలోని యిండ్లపిద ఆస్తి పన్ను 1—4—1976 నుండి ప్రతి అర్ధసంవత్సరము (అనగా 1976—77 మొదటి అర్ధ సంవత్సరము నుండి) తాడిపత్రి మునిసిపాలిటీ ఆర్థిక పరిస్థితి పెరుగు పరుచుటకు గాను, ఈ క్రింద షెడ్యూలులో తెలిపిన రేట్లు ప్రకారము పెంచుటకు తాడిపత్రి పుర పాలక సంఘము వారు నెం. 396 రు. గల తీర్మానములో తేది 31—1—1976 న ఆమోదించి ఉన్నారు. గాన సదరు ఆమోదంపై ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురింప బడిన తేదీలగాయితూ ఒకనెల రోజులలో కమీషనరు గారికి చేరులాగున దాఖలు చేసుకొన వచ్చుననియు మరియు సకాలములో వచ్చు అభ్యంతరములు మాత్రమే కౌన్సిలు వారిచే పరిశీలించబడునని యిందు మూలముగా యావన్మందికి తెలియ జేయుచున్నది.

పెడ్యూలు

వ. నెం.	పన్నుల వివరము.	ప్రతి ఆరుమాసములకు ప్రస్తుతమున్న సంవత్సరపు అద్దె విలువ మీద ఆస్తి పన్ను రేటు.	1.4.76 తేదీ నుండి ప్రతి ఆరు మాసములకు సంవత్సరపు అద్దె విలువ మీద పెంచుటకు తీర్మానించిన రేటు
1.	సాధారణ ప్రయోజనములకు పన్ను:—	4½%	4½%
2.	నీటి మరియు మురుగు కాలవలకు పన్ను:—	3.3/8%	4¼% 3% నీటి పన్నుగాను 1¼% మురుగు కాలవల పన్నుగాను గుర్తింపవలయును.
3.	వీధి దీపములకు:—	2%	2½%
4.	స్కావెంజింగు పన్ను:—	1¼%	1¼%

విద్యాపన్ను సంవత్సరపు అద్దె విలువ పై ప్రతి అర్ధ సంవత్సరమునకు 2½% చొప్పున మరియు కైబ్రరీసెస్ ఆస్తిపన్ను పై ప్రతి ఒక్క రూపాయకు 0.4 పైసల చొప్పున ప్రస్తుతమున్నరీతిగానే ఏమార్పు లేక అదనముగా విధింప బడును. ఆవిధముగానే ఆస్తి పన్ను పైన సర్‌చార్జి, ప్రస్తుతము అమలులో వున్న రేట్ల ప్రకారము ఏమార్పు లేక అదనముగా విధింప బడును.

తాడిపత్రి,
తేది: 3.2.76

(సం) ఎన్. పి. సాంబశివనాయుడు,
కమీషనరు అండు స్పెషల్ ఆఫీసరు.

MEDICAL

హోమియోపతిక్ డాక్టర్ రిజిస్ట్రేషన్‌నకు దరఖాస్తు చేయండి. వివరములకు Board of Homeopathic Practitioners Punjab. Fazilka (Punjab)

ఏలూరు మున్సిపాలిటీ

షార్టు టెండరు నోటీసు

Roc F 1/1486/76 Dt. 3-2-1976

ఏలూరు మున్సిపాలిటీవారి పారిశుద్ధ్య ట్రాక్టరు ఎ పి డబ్ల్యు 4783నకు క్రొత్త పరికరములు సప్లయి చేసి బాగుచేసి యిచ్చుటకుగాను 16—2—76వ తేది సాయంత్రం 4—00 గంటల వరకు శ్రీ కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసర్ గారిచేగాని లేక వారిచే అనుమతించబడిన మరియొక ఆఫీసరుగారిచే గాని స్వీకరించబడును. సకాలములో వచ్చిన టెండర్లను అదేరోజు 4—30గంటలకు హాజరయిన టెండరుదార్ల ముందుతెరవబడును. సదరు వాహనమును పరిశీలించగోరువారు మున్సిపల్ పని వేళలో డ్యూటీలోనున్నవారి ఎదుట పరీక్షించుకొనవచ్చును.

నియమిత కాలము తరువాత వచ్చిన టెండర్లు పరిశీలించబడవు.

సకాలములో వచ్చిన టెండర్లలో అన్నిగాని లేక ఒక్కదానినిగాని ఏ కారణముతెలుపకయే టెండర్లు ఆమోదించు అధికారికి నిరాకరించుటకు అధికారముగలదు.

(సం.) ఇ. రామచంద్రన్,
కమీషనర్ & స్పెషల్ ఆఫీసర్.

తెనాలి మునిసిపాలిటీ

R. C. No. 5397/73

టెండరు నోటీసు

తెనాలిపురపాలకసంఘము హెచ్. ఎం.టి. జి టా రు 2511 ట్రాక్టరునకు సరిపోవు ట్రైలరు సప్లయి చేయుటకుగాను 27-2-76వ తేది సాయంత్రం 4 గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రం 4 గంటల 15 నిముషములకు హాజరయిన టెండరుదారుల సమక్షమున తెరవబడును. 26-2-1976 వ తేదీ సాయంత్రం 3 గంటలలోగా కాని అంతకు ముందుగాకాని రూ. 5 లు మునిసిపల్ ట్రెజరీలో సొమ్ము చెల్లించి టెండరు షెడ్యూలు పొందవచ్చును. 27-2-76వ తేదీ సాయంత్రం 3 గంటలలోగా కాని అంతకుముందుగా కాని రూ. 600 లు మునిసిపల్ ట్రెజరీలో టెండరు ధరావత్తు నగదు రూపమున చెల్లించి సదరు వరానా టెండరు ఫారమునకు జతపరచవలెను. టెండరు షెడ్యూళ్లకు ధరావత్తు సరుగాను చెక్కులు ఆమోదింపబడవు. కండిషనల్ టెండర్లు ఆమోదింపబడవు. ట్రైలరు స్పెసిఫికేషన్‌ల కొరకు ఆఫీసు పనివేళల వేళలో మునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును.

(సం.) ఎస్. బాలకృష్ణరావు,
కమీషనరు & స్పెషల్ ఆఫీసరు
తెనాలి, తేది 4-2-1976.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ అండ్ పవర్ (ప్రాజెక్టు విభాగము) డిపార్టుమెంటు,

సూపరింటెండింగ్ ఇంజినీర్ వారి ఆఫీసు, ఎన్. ఎస్. సి. సర్కిల్, చేకులపల్లి, ఖమ్మం జిల్లా.

Particulars of Short Tender Notice No. 21/SE(T)/75-76 Dt 30-1-1976.
No DB/M/39/262 Dated 30-1-1976.

ఈ క్రింద తెలియపర్చిన పనులకు రిజిష్టరు కంట్రాక్టర్లనుండి వేర్వేరుగా సీలువేసిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఇరిగేషన్) నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్స్‌సర్కిల్ వారిచేతేటులపల్లిలోగల తమకార్యాలయంలో 27-2-1976 మ.3 గంటలవరకు స్వీకరించి అదేరోజు సా. 4 గంటలకు తెరవబడును.

వ. నెం.	పని పేరు	పని సుమారు విలువ లక్షలలో	కాంట్రాక్టు విధానము	ధరావతు	టెండరు షెడ్యూలు ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలము	పనికి టెండరు పెట్టుటకు అర్హతగల రిజిష్టరు కాంట్రాక్టరు తరగతి
1	2	3	4	5	6	7	8
		రు.పై		రు.	రు.పై		
1.	నాగార్జునసాగర్ ఎడమ ప్రధానకాలువ పైలు 98.6 + 110 వద్ద అండర్ టన్నెలకు ఇన్లెట్ మరియు ఔట్‌లెట్ వాల్వ్ మట్టి త్రవ్వకం పనులు	2.02	ఎల్.ఎస్.	3030	50.00 + రు.2.13 (సెల్సుటాక్సు)	2నెలలు	III మరియు అపై తరగతులు
2.	నాగార్జునసాగర్ ఎడమ ప్రధానకాలువ పైలు 101/0 + 186 వద్ద అండర్ టన్నెలకు ఇన్లెట్ మరియు ఔట్‌లెట్ వాల్వ్స్ మట్టి త్రవ్వకపనులు	1.41	ఎల్.ఎస్.	2115	50.00 + రు.2.13 (సెల్సుటాక్సు)	2నెలలు	III మరియు అపై తరగతులు
3.	నాగార్జునసాగర్ ఎడమ ప్రధానకాలువ పైలు 96/3 + 144 నుండి పైలు 97/0 + 050 వరకు పక్కనుండు కాలువ త్రవ్వకము పనులు	0.73	ఎల్.ఎస్.	1095	50.00 + రు.2.13 (సెల్సుటాక్సు)	2నెలలు	III మరియు అపై తరగతులు

1. టెండరు డాకుమెంట్లు తరీదుకు స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా లేదా స్టేట్ బ్యాంక్‌ఆఫ్ హైదరాబాద్ బ్రాంచిలో దేనినుండిగాని పే ఆర్డర్ అకౌంట్స్‌ఆఫీసర్, నాగార్జునసాగర్(ప్రాజెక్టు), చేకులపల్లి (ఖమ్మం జిల్లా) వారిపేర్న తీసుకున్న బ్యాంకు డ్రఫ్టును జతపర్చిన దరఖాస్తులు మరియు డాకుమెంట్లు సంవత్సరానికి 16-2-1976 వరకు స్వీకరించెదరు. టెండరు డాకుమెంటులు డ్రఫ్టుతో జతపర్చని దరఖాస్తులు మరియు 16-2-1976 తేదికి తర్వాత అందుకున్నవంటి దరఖాస్తులు నిరాకరించబడును. టెండరు డాకుమెంట్లు సదరు కార్యాలయములో తేది 19-2-1976 నుండి 23-2-1976 వరకు ఆఫీసు పనివేళల వేళలో అమ్మబడును. టెండరు డాకుమెంట్లను స్వయంగాలేదా పనిచేస్తున్నవారిద్వారా తీసుకొనవలెను. పోస్టుద్వారా టెండరుడాకుమెంట్లు పంపబడవు.

2. ఎట్టి పరిస్థితిలోనూ టెండరుడాకుమెంట్లు తిరిగి యివ్వబడవు.

3. ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనను లేకపోయిన టెండర్లను నిరాకరించేహక్కు సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఇరిగేషన్) నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్స్‌సర్కిల్, చేకులపల్లి వారు రిజర్వుచేసుకొనియున్నారు.

4. టెండర్లతోబాటు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్‌ను టెండర్లు దాఖలు చేయవలెను.

5. చీఫ్ ఇంజినీర్ (ఇరిగేషన్ అండ్ పవర్), నాగార్జునసాగర్ కెనాల్ వారిపర్యటన 50,000లు లంపండిపనులు పనిచేయుచోటుకు దగ్గరగా వున్నకారణమున కంట్రాక్టర్లు ధరావత్తు మొత్తములు తగ్గించవలెనో లేదా పై పట్టికలో పేర్కొనబడిన మొత్తంలో 2/3 వంతు తెప్పించవచ్చును.

6. ధరావత్తు మొత్తము డిమాండు డ్రాఫ్టుద్వారా సూపరింటెండింగ్ ఇంజినీర్, నాగార్జునసాగర్(ప్రాజెక్టు), చేకులపల్లి (ఖమ్మం జిల్లా) వారిపేర్న చెల్లించవలెను.

(సం) బి. ఎస్. గుప్త,
సూపరింటెండింగ్ ఇంజినీర్
ఎన్. ఎస్. సి. సర్కిల్, చేకులపల్లి.

చేకులపల్లి,
తేది 31-1-1976.

పేలము ప్రకటన

ఎ. ఎస్. జనకప్పా మొదలియార్ పాన్ బ్రోకర్ నెం 4 81 శ్రీవ్ వినాయకర్ గుడి వీధి, ఏకాంబరకుప్పం, లైసెన్స్ నెం. 4/65. వీరి వద్దనున్న వాయిదా పాయిన కుదువ నగలను ఏకాంబరకుప్పం శ్రీవినాయకర్ గుడివీధి నెం. 4/81 వద్ద 24.2.76 తేదిన ఉదయం 10 గం.నుండి బహిరంగముగా యేలంవేయబడును.

నటకల శ్రీరాములు సెట్టి,
ప్రభుత్వము అనుమతించిన యేలందారు
నెం. 12.6.144 బజారు వీధి, చిత్తూరు.

దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్తప్రయోగం, అంగం నిస్సత్తువ అవసరకాలమందు అనంతస్త్రీ, శుక్లనష్టము పనుంసకత్వము, హెర్నియా, చర్మ వ్యాధులుపోస్టుద్వారా బూడాన్నైర్యంచేయబడుము. పరిటీజం(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి.

వా: దేవర,పోస్ట:551,మార్కాపురగుడివద్ద,తెనాలి బ్రాంచి:9—డి. జాక్సన్ స్ట్రీట్,మద్రాస్—17.

కదిరి మునిసిపాలిటీ

వేలం నోటీసు

1976—77 సం.నకు కదిరి మున్సిపలు కౌన్సిలు వారికి చెందిన మార్కెట్ల లోను, జంతు వధశాలలోను హాంనపు అంగళ్ళలోను మరియు తాత్కాలికముగా పెట్టుకొను అంగళ్ళయందు ఫీజు వసూలు చేసుకొను హక్కును మరియు సంత మార్కెట్టు పద్దగల గడులు, మున్సిపలు పార్కునకు ఆనుకుని పశ్చిమ దిశ ముఖముగా ఉన్న షాపు రూములు బాడుగలకు ఇచ్చుటకు 1976—77 సేలు నోటిఫికేషనులోని షరతులకు లోబడి తేది 12—3—1976 శుక్రవారము ఉదయము 10 గం. నుండి కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని మున్సిపలు ఆఫీసులో బహిరంగముగా వేలము చెయబడును. వివరములు ఆఫీసు పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం) పి. వి. రావు
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు, మున్సిపల్ ఆఫీసు,
కదిరి.
తే. 2.2.76

హైకోర్టు ఆఫ్ జుడికేచర్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

C.M.p No. 2440 of 1972
in
S. A. No. 956 of 1961

అప్పెలెంట్లు : డి. కే. నారాయణరావు మరి తొమ్మిది మంది— ఎదిరి

రెస్పాండెంట్లు : గోపా కృష్ణయ్య మరి యితరులు (చనిపోయిన గోపా మచ్చా హాసు మంతప్ప వారసులు)

నోటీసు

చనిపోయిన గోపా మచ్చా హాసుమంతప్ప వారసులను రికార్డునందు చేర్చుటకుగాను దాఖలు చేయబడిన పై C. M. P. No. 2440 of 1972 పిటిషన్ తేదీ 14—2—1976 నాడు లేక ఆ తేదీ తరువాత విచారణకు తీసికొనబడునని యీ ప్రకటన ద్వారా నోటీసు యివ్వడమైనది.

కాబట్టి రెస్పాండెంట్లు స్వయముగా లేక అధికారపూర్వకమైన ప్రతినిధి ద్వారా తేదీ 14—2—1976 నాడు కోర్టుకు హాజరగుటకు యేర్పాట్లు చేయవలెను. అట్లు చేయని యెడల, ఎక్సుపార్టీ ఉత్తర్వులు పొందబడును.

డి. ప్రసన్నకుమారి,
అడ్వకేటు, హైకోర్టు, హైదరాబాద్.

మునిసిపల్ కార్పొరేషన్ హైదరాబాద్

స్పెషల్ ఆఫీసర్ వారి కార్యాలయము
(వెటరినరి సెక్షన్)

టెండరు నోటీసు

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నందు వెటరినరి పబ్లిక్ హెల్త్ లేబొరేటరీని నెంబర్లువుకు లాబొరేటరీ సామాగ్రిని సప్లయి చేయుటకై సీలువేసిన టెండర్లు, స్పెషల్ ఆఫీసరు, మునిసిపల్ కార్పొరేషన్, ఆఫ్ హైదరాబాద్‌వారి చిరునామాకు పంపకోరబడు చున్నవి. టెండర్లు తేదీ 20—2—1976 సా. 4.00 గం.లకు గాని, అంతకుముందుగా గాని అందుకొనబడి, అదే రోజు సా. 4.00 గం. కు తరువాత చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, దారుల్‌షఫా, హైదరాబాద్‌వారి చాంబరునందు హాజరైన టెండరు దారులు, లేక, వారి అధికారము గల ప్రతినిధులు యెదుట తెరువబడును.

టెండరులలో దరావత్తు సొమ్ము డిపాజిట్ కింద రూ. 500 లకు చలానను నందు పరచు. సదరు ధరావత్తు సొమ్మును జరుల్‌షఫాపబ్లిక్ మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వారి ఖజానాయందు చెల్లించవచ్చును.

టెండరు ఫారములు మునిసిపల్ ట్రజరీ సెల్ ఆఫీసు, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్‌నుండి సెట్టు 1 టికి రు. 5 లు చెల్లించి పని దినములైనా, ఆఫీసు పనిచేయు సమయము లో పొందవచ్చును.

ఇచ్చట మనవులు ఏమైనా కావలసియున్నయెడల ఎస్ సెక్షనరి ఆఫీసర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వారిని సంప్రదించవచ్చును.

(సం) — — —
ఎస్ స్పెషల్ ఆఫీసర్.

మద్రాసు రేసులు - సెలక్షన్‌లు

(అశ్వ హోమ్)

మద్రాసు, ఫిబ్రవరి 7 : రేపు ఆదివారం జరగబోయే రేసుల వివరాలు:—

మొదటి రేసు

1400 మీటర్లు — 2.00 గంటలకు ప్రారంభం.

1. సారాయా—60, 2. జయింట్ స్ట్రయిల్—59, 3. వార్ట్—52నర, 4. సన్ స్ట్రాట్—49.

ఎంపికలు : 1. సన్ స్ట్రాట్, 2. జయింట్ స్ట్రయిల్.

రెండవ రేసు

1600 మీటర్లు — 2.40 గంటలకు ప్రారంభం.

1. రాయల్ ప్రిన్సెస్—60, 2. నాదిర్ షా—55నర, 3. ఫ్లయింగ్ లాలిన్వార్—54, 4. లిటిల్ ఎక్స్‌ప్రెస్—54,5. స్ట్రీక్ ఆఫ్ ఫిర్యూన్—51, 6. బాబు—50.

ఎంపికలు : 1. నాదిర్‌షా, 2. రాయల్ ప్రిన్సెస్, 3. ఫ్లయింగ్ లాలిన్వార్.

మూడవ రేసు

1600 మీటర్లు — 3.15 గంటలకు ప్రారంభం.

1. కింగ్ ఆఫ్ కీర్స్—60, 2. ఆరిజ్నా క్రసి—57, 3. ట్రిడెంట్—50నర, 4. రీకాల్—50, 5. చెంగిస్‌ఖాన్—49నర, 6. అజ్జర్వేషన్—49, 7. రోస్ క్రాప్—49.

ఎంపికలు : 1. ఆరిజ్నా క్రసి, 2. చెంగిస్ ఖాన్, 3. కింగ్ ఆఫ్ కీర్స్.

నాలుగవ రేసు

1600 మీటర్లు — 3.50 గంటలకు ప్రారంభం.

1. గ్రీన్ స్ట్రీక్—60, 2. యువర్స్, మైన్ అండ్ అవర్స్—55నర, 3. చారిక్టర్—53, 4. సూపర్ పవర్—45నర, 5.ప్రేటియట్—45నర,6.శిష్యా—45నర

ఎంపికలు: 1. ప్రేటియట్, 2.చారిక్టర్, 3. యువర్స్, మైన్ అండ్ అవర్స్.

ఐదవ రేసు

2800 మీటర్లు — 4.25 గంటలకు ప్రారంభం.

1. మూన్ స్టార్—57, 2. బోయింగ్ బోయింగ్—57, 3. ఫారెస్ట్ హిల్స్—57, 4. ది ప్రిడిగీ—55నర, 5.అనెక్సా—44నర 6. బాహిమియన్ బెల్—55నర.

ఎంపికలు : 1. ది ప్రిడిగీ, 2. ఫారెస్ట్ హిల్స్, 3. అనెక్సా.

ఆరవ రేసు

1600 మీటర్లు — 5.00 గంటలకు ప్రారంభం.

1. వారియర్స్ కాల్—61, 2. బాబూస్ చాయిస్—60 3. రాయల్ సాల్—56నర 4. గో గో—54, 5. సిద్ధార్థ—54, 6. ఫ్లయింగ్ రాకెట్—53, 7. క్వీన్స్ స్లైజర్—52, 8. సుప్రీమ్ పవర్—51, 9. ఫరీద్—48నర, 10. రెఫ్ కైన్ట్—45నర.

ఎంపికలు : 1. వారియర్స్ కాల్, 2. సిద్ధార్థ, 3. ఫ్లయింగ్ రాకెట్.

ఏడవ రేసు

1400 మీటర్లు — 5.30 గంటలకు ప్రారంభం.

1. నోబుల్ వెంచర్—60నర, 2. లిక్కోపాడియస్—60, 3. రాపింగ్—50.

ఎంపికలు : 1. నోబుల్ వెంచర్.

జాక్‌పాట్ : 2, 3, 4, 5, 6 రేసులు, మొదటి ట్రిబుల్ : 1, 2, 3 రేసులు, రెండవ ట్రిబుల్ : 4, 5, 6 రేసులు, డబుల్: 5, 6 రేసులు, మొదటి తనాలా : 3వ రేసు, రెండవ తనాలా : 5వ రేసు, మూడవ తనాలా: 6వ రేసు.

ప్రకటన

పెళ్లి వెయ్యేళ్ల బంట. మంచి నిర్ణయాలు మంచి ఫలితాలనిస్తాయి. ఎంతో అనుభవం గల మా సంస్థలో సభ్యులుగా చేరి మీ భవిష్యత్తును సుగమం చేసుకోండి. వివరములకు: Marriage Links (phone: 86358) Prtamata, Vijayrwada 6.

కలం స్నేహితులు

జీవిత అన్నిరంగాలలో సహకారం, సంతోషము అందించే సహృదయులైన స్త్రీ పురుష స్నేహితులను ప్రపంచమంతటా పొందండి. స్వంత అడ్రసు వ్రాసిన 25 పైసల తపాలా కవరు పంపండి. అభ్యుదయ కలం స్నేహితుల సంఘం, అప్పర్ రెల్లి స్ట్రీట్, విశాఖపట్నం—1

హోమియోపతి

హోమియోపతి డాక్టర్లు, వైద్య అభిమానులు అందరు "మా హోమియోపతి వైద్య విజ్ఞాన ప్రతుల స్కీమ్‌లో" చేరిన మెంబర్లకు సులభశైలిలో ముఖ్య లక్షణములతో వ్రాయబడిన వైద్య గ్రంథములు వెంటనే పంపబడును.

రాఘవరామకృష్ణా హోమియో స్టోర్సు, చీరాల—523155. ప్రకాశంజిల్లా.

వేలము ప్రకటన

ఎం. అప్పారావ్ సాకార్ పాన్ బ్రోకర్ నెం. 4/95 బజారు వీధి, నాగలాపురం. లైసెన్సు నెం. 10 ఎస్. ఎ. డి. వీరి వద్ద నున్న వాయిదా పాయిన కుదువ నగలను నాగలాపురం బజారు వీధి నెం. 4/95 వద్ద 21-2-76 తేదిన ఉదయం 11 గంటల నుండి బహిరంగముగా యేలం చేయబడును.

గుడుకు శ్రీరాములు సెట్టి,
(ప్రభుత్వము అనుమతించిన యేలందారు,
నెం. 12.6.144, బజారు వీధి, చిత్తూరు.

అనంతపురంలో సంగీతోత్సవాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 7 : ఆంధ్రప్రదేశ్ సంగీత నృత్య సమాఖ్య, అనంతపురంలోని శ్రీ త్యాగరాజ సంగీతసభ సహకారంతో ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి ఫిబ్రవరి ఆఖరు వారంలో అనంతపురంలో రాష్ట్ర సంగీతోత్సవాన్ని నిర్వహిస్తున్నది. ఈ ఉత్సవాలకు ఏ.పి. సంగీత నాటక అకాడమీ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. కృష్ణంరాజు కన్వీనరుగా ఉంటారు. డాక్టర్ ఎం. బాలమురళీ కృష్ణ అధ్యక్షత వహిస్తారు. ఆయనకు గాన కళాప్రవూర్ణ బిరుదునిచ్చి సత్కరిస్తారు.

బొంబాయిలో దొంగిలించిన కార స్వాధీనం

మద్రాసు, ఫిబ్రవరి 7: బొంబాయిలో దొంగిలించి, దక్షిణాదిన విక్రయించిన 12 కార్లను తమిళనాడు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నలుగురు కారు బ్రోకర్లను అరెస్టు చేశారు.

ఈ కార్లలో రెండు. లిమోసిన్‌లు, ఒక మెర్సిడెజ్‌బెంజి వున్నాయి. త్వరలోనే మరో 10 దొంగిలింపబడిన కార్లను స్వాధీనం చేసుకోవడం జరుగవచ్చని పోలీసు ఐ. జి. శ్రీ ఎస్. ఎ. అరుల్ విలేకరులకు చెప్పారు.

ఆకాశవాణి

ఆదివారం - ఫిబ్రవరి 8

హైదరాబాదు-ఎ

ఉ : 6—10 భక్తిరంజని సదాశివ బ్రహ్మేంద్ర కీర్తనలు, సంప్రదాయ కీర్తనలు 7—45 చిత్రసీమ 8—30 బి. లలిత, బి. హరిప్రియ గానం 9—00 నాటకం 9—30 నగరవాణి 9—45 శుభోదయం పాట 9—50 చిత్రసీమ.

మ : 11—45 ఉన్నత పాఠశాలకు ప్రకృతి శక్తులు—తోక చుక్కలు : టి. శాంతాదేవిలో సంభాషణ 12—05 బి. లలిత, బి. హరిప్రియ :గానం 12—40 కార్మికుల కార్యక్రమం 1—00 చిత్ర సీమ 1—30 రంగవల్లి, దమయంతిస్వగతం లహరి : పుల్లిగడ్డ విజయలక్ష్మి 2—10 దాంపత్యోపదేశ పెద్దయ్యాక నేనేమిచేస్తాను? పంకజం చెల్లి—నాటిక 3—00 రాయి రాజ్యానికి ఇరవై మెట్లు—నాటకం రచన: వి. వెంకటేశ్వరరావు, భూపతి రచనారావు.

సా : 5—30 లలితసంగీతం కె. బి. కె. మోహన్‌రాజు 5—45 సంగీత సాహిత్య సారభం 7—10 ఇల్లు—నాకిలి : వ్యవసాయ విజ్ఞాన ప్రశ్నోత్తర కార్యక్రమం— క్విజ్ మాస్టర్ : కె. బి. ఆర్. రెడ్డి 8—00 మీరు కోరిన పాటలు 8—30 టాక్, 8—45 వాద్యగోష్ఠి 9—30 హరికథ

హైదరాబాదు-బి

ఉ : 6—40 ఈశ్వర అల్లాతేరేనామ్ జగ్‌జీత్ కౌర్, వందిరామ్, యూసుఫ్ ఆజాద్ ఖవాల్ 9—05 దిల్‌ఖుష్ ఖవాలియా 9—30 బచ్చోంకేలియే 10—00 జె. వి. ఎస్. రావు : గానం

మ : 1—45 వాద్యసంగీత్ 2—00 ఫిల్మిగానే 2—20 పూల్ రూడియా 2—30 బహినోం కేలియే.

రా : 8—05 స్వర్గం 8—35 సుగమ్ సంగీత్ సుమన్ కల్యాణ్ పూర్, సంధ్యా ముఖర్జి, నిలయ వాద్య బృందం 9—00 శాస్త్రీయ సంగీత్ 9—30 నైరంగ్.

యువవాణి

ఉ : 7—50 విను వీధులు, చిత్రసీమ 8—30 ఫిల్మిగానే, గజ్లే.

సా : 5—30 కదంబ కార్యక్రమం (ఉర్దూ) 6—10 హిందూస్తానీ సంగీతం 7—05 నాటిక చిత్రసీమ వారంవారం.

కడప

ఉ : 7—45 చిత్రాంజలి 8—30 చిత్రమంజరి 9—50 లయ విన్యాసం : ఎస్. శ్రీనివాసులు: డోలు,

మ : 12—05 చిత్రలహరి 12—40 కార్మికుల కార్యక్రమం పులికంటికృష్ణారెడ్డి కథానిక 1—00 సంగీతామృతం : ఆర్. కె. సూర్యనారాయణ : వీణ.

సా : 5—45 లలితసంగీతం 6—25 స్థానిక ప్రకటనలు 6—30 పల్లెసీమలు 6—54 వాతావరణం 8—00 రాగరంజని (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె.)

మార్కెట్ ధరలు

బంగారం-వెండి ధరలు

హైదరాబాద్‌లో

హైదరాబాదు, ఫిబ్రవరి 7:—

వెండి కిలో—కొన్న ధర	రు. 1085-00
అమ్మకపు ధర	1100—00
„ 10 గ్రాములు	రు. 11—50
బంగారం తులం కొన్నధర	రు. 620—00
అమ్మకపు ధర	రు. 625—00

బొంబాయి, కలకత్తాలలో

బొంబాయి, ఫిబ్రవరి 7 : ఈ రోజు ఓపెనింగు ధరలు ఇట్లా వున్నాయి:

స్టాండర్డ్ బంగారం(రెడీ	రూ. 546—00
వెండి (రెడీ)	రూ. 1100—00

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, ఫిబ్రవరి 7 : యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ల ధరలు ఫిబ్రవరి 9వ తేదీ పునర్నిర్ణయించబడినవి: అమ్మకం రు. 10.75, కొనుగోలు రు. 10.45.

వాటిలో యూనిట్ల అమ్మకపు ధరలు యూనిట్ 15 రు. 109—80.

పేలము ప్రకటన

పి. అప్పారావ్ జెయింట్ పాన్ బ్రోకర్ బజారు వీధి, నాగలాపురం. లైసెన్స్ నెం. 8. ఎస్. ఎ. డి. వీరి వద్ద నున్న వాయిదాపాయిన కుదువ నగలను నాగలాపురం బజారువీధి పి. అప్పారావ్ జెయింట్ వారి అంగడి వద్ద 21—2—76 తేదిన మధ్యాహ్నం 3 గంటల నుండి బహిరంగముగా యేలం వేయబడును.

నటకల శ్రీరాములు సెట్టి,
ప్రభుత్వము అనుమతించిన యేలందారు,
నెం. 12.6.144, బజారువీధి, చిత్తూరు.

సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్
(భారత ప్రభుత్వ యాజమాన్యసంస్థ)

టెండరు నోటీసు

సెంట్రల్ వేర్‌హౌస్, విజయవాడ (ఆంధ్రప్రదేశ్)నందువివిధరకములైన డిపాజిట్‌పర్చే డిపాజిట్‌చేయబడిన ఆహారధాన్యములు, ఎరువులు వగైరాలను బకఏడాది కాలము హేండిలింగ్ & రవాణా పనులు చేయుటకు కంట్రాక్టర్లను నియమించుటకుగాను సెంట్రల్‌వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ (భారత యాజమాన్యసంస్థ) నీటు వేసిన పెద్దం టెజిరేటు టెండర్లు కోరుచున్నారు. టెండరు ఫారం ఖరీదు రు. 15 (రూపాయలు పదునైదు మాత్రము) (ఈసొమ్ము తిరిగిరాదు) పై సొమ్ము చెల్లించి టెండరు ఫారము & ఇతర వివరములుగల సెట్టు ఆఫీసర్/ఇన్—చార్జి, సెంట్రల్ వేర్‌హౌస్, విజయవాడ వారినుండి పొందవచ్చును. టెండరు ఫారముల అమ్మకము తేది 10.2.76 నాడు ప్రారంభమై, తేది 20.2.76 సా. 5 గం.లకు ముగించబడును. అన్ని విధముల భర్తీచేసిన టెండర్లు సీలువేసిన కవర్లలోఉంచి సదరుకవరుపై పనియొక్క వివరములు వ్రాసి తేది 23.2.76 నాడు సా. 3 గం.లోగా ఆఫీసర్/ఇన్-చార్జి, సెంట్రల్ వేర్‌హౌస్, విజయవాడ వారిచేత అందుకొనబడును. టెండర్లలోకూడా క్రమపైన అధికారినుండి పొందిన హెూతుబరి సర్టిఫికేటు లేక బ్యాంకు రిఫరెన్స్ జతపరచవలెను. దాఖలైన టెండర్లు పై అధికారిచేత వారి ఆఫీసులో అదే దినమున సా. 3.30 గం.లకు హాజరు కాదలచిన టెండర్లయెదుట తెరువబడును పి. నాగేశ్వరరావు

హైదరాబాదు-500004 | రీజనల్ డైరెక్టర్
ఫోన్ : 36114. | తేది: 2.2.76

పేలము ప్రకటన

ఆర్. ఎస్. వీరప్పన్ పాన్ బ్రోకర్ నెం. 50 బజారు వీధి, తిరుపతి, లైసెన్స్ నెం. 20 సిజిఆర్. వీరి వద్ద నున్న వాయిదా పాయిన కుదువ నగలను తిరుపతి బజారు వీధి నెం. 50 వద్ద 15—2—76 తేదిన ఉదయం 10 గంటల నుండి బహిరంగముగా యేలం వేయబడును.

నటకల శ్రీరాములు సెట్టి,
(ప్రభుత్వము అనుమతించిన యేలందారు,
నెం. 12.6.144, బజారు వీధ

చేనేత వస్త్రాల ఇంపు సొంపులు, నాజూకు నాణ్యాలు ప్రజల దృష్టికి తెచ్చేందుకు ఇటీవల గాంధీభవన్‌లో 'ఫాషన్ షో' జరిగింది. కేంద్ర పరిశ్రమలశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. శర్మ, రాష్ట్ర చేనేత మంత్రి శ్రీ కేశవులు, చేనేత మగ్గాల డైరెక్టరు, హైకో నిర్వాహకులు శ్రీరాములు ముందు వరుసలో కూర్చొని ఆ ప్రదర్శనం తిలకించారు.

రైళ్లలో పేదలకు సౌకర్యం: పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సూచన

శ్రీ వి. బి. రాజుకు సత్కారాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 : కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ రాజస్థాను విభాగం, విన్న ఇక్కడ వేర్వేరుగా ఏ. సి. స. కొత్త ప్రధాన కార్యదర్శి, కాంగ్రెసుపార్లమెంటరీపార్టీ ఉపనాయకుడు శ్రీ వి. బి. రాజుకు సత్కారాలు జరిగాయి. రాజస్థాను విభాగం శ్రీ రాజుతోపాటు కేంద్ర రసాయనమంత్రి, ఏ. ఐ. సీ. సీ. కోశాధికారి శ్రీ పి. సి. శేఠికి కూడా సత్కారం జరిగింది.

తర్వాత శ్రీమతి లీలాదామోదర మీనన్ ఇంట్లో కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలోని సభ్యురాండ్రు శ్రీ రాజుకు సత్కారంచేసారు.

బుధవారం రాత్రి రాజ్యసభ సభ్యుడు శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ శ్రీ రాజు గౌరవార్థం విందు జేశారు. విందుకు చేరియాంగ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఏ. పంబు, ప్లానింగు మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్, దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ వోం మెహతా, ఉక్కుశాఖ మంత్రి శ్రీ చంద్రజిత్‌యాదవ్, ఏ. ఐ. సి. సి. సంయుక్త కార్యదర్శి శ్రీమతి మార్గరెట్ అల్వా, వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు కాంగ్రెసు ఎం. పి. లు హాజరయ్యారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 : రాజధాని ఎక్స్‌ప్రెస్ వంటి కొన్ని రైళ్లు కొన్ని తరగతులకే పరిమితమైనదని, ప్రజలందరికీ ప్రయాణించేందుకు అందుబాటులో ఉండేట్లుగా చూచాలని పార్లమెంట్‌కు చెందిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ రైల్వేలకు సూచించింది. ప్రజలు అధిక సంఖ్యలో ప్రయాణిస్తున్నప్పటికి వారికి సౌకర్యంగా వుండటంలేదని కమిటి పేర్కొన్నది.

హావుడా, ఢిల్లీ, రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు కేవలం సంపన్న వర్గాలకే తృప్తికరంగా వున్నాయని సామాన్య ప్రజలకు అందుబాటుగా వుండేట్లు చూడాలని ఈ కమిటీ పేర్కొన్నది. ఈ ఎక్స్‌ప్రెస్ రైళ్లు భారత రైల్వే ప్రతిష్టను ఇనుమడింప చేస్తున్నాయని, స్వాతంత్ర్యం సిద్ధించి మూడు దశాబ్దాలు దాటినప్పటికి సామాన్య ప్రజల అవసరాలు రైల్వేస్ తీర్చలేకపోతున్నదని, రైల్వేస్ ఎక్కువ సంఖ్య రైళ్ళను ప్రవేశపెట్టి ప్రయాణికుల సౌకర్యాలు చూడాలని ఈ కమిటీ తెలియపర్చింది.

వి. సి. శుక్లా రష్యా పర్యటన

మాస్కో, ఫిబ్రవరి 7: భారత సమాచారశాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లా ఫిబ్రవరి 15 నుండి వారం రోజులపాటు రష్యాలో పర్యటించనున్నారు.

సోవియట్ రేడియో టెలివిజన్ విభాగపు ప్రభుత్వ సంఘం అధ్యక్షుడు శ్రీ సెర్గీ లాపిన్ ఆహ్వానంపై ఆయన ఇక్కడికి వస్తున్నారు.

రాష్ట్ర వ్యవసాయ ఇంజనీరింగు సిబ్బంది కార్యవర్గం

హైదరాబాదు, ఫిబ్రవరి 7 : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఇంజనీరింగు సిబ్బంది సమాన్య వార్షిక సర్వసభ్య సమావేశం సమాన్య ఉపాధ్యక్షుడు శ్రీ కె. రంగనాథరావు అధ్యక్షతన ఇటీవల జరిగింది.

రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. కార్యదర్శి ఎం. ఏ. రషీద్ ప్రసంగించారు.

సమావేశం జారీయ అత్యవసరపరిస్థితిని విధించడాన్ని సమర్థిస్తూ, ప్రధాని ఇరవై అంశాల ఆర్థికకార్యక్రమానికి మద్దతునిస్తూ తీర్మానం చేసింది. ప్రధాని పరిపాలనలో పదేళ్ళు, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పరిపాలనలో రెండేళ్ళు పూర్తి అయిన సందర్భంలో సమావేశం వారిని అభినందించింది.

ఏ. పి. రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల సంస్థలో పనిచేస్తున్న వ్యవసాయ ఇంజనీరింగు సిబ్బంది సమస్యను పరిష్కరించవలసిందిగా ప్రభుత్వాన్ని, వ్యవసాయ డైరక్టరు, ఏ. పి. రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల సంస్థ మేనేజింగు డైరక్టరును కోరుతూ మరో తీర్మానం చేసింది.

1976 వ సంవత్సరానికి క్రింది కార్యనిర్వాహకులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైంది.

అధ్యక్షుడు : శ్రీ జి. సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు : ఏ. వి. ఎల్. నరసింహారావు, కె. రంగనాథరావు, భాజా రజియొద్దీన్, డి. ఆదినారాయణ, కె. రామారావు, ప్రధాన కార్యదర్శి :— శ్రీ ఎం. ఏ. రషీద్, సంయుక్త కార్యదర్శులు :— సర్వశ్రీ బి. ఎస్. కృష్ణమూర్తి, అదనపు కార్యదర్శులు — సర్వశ్రీ పి. నరసింహారెడ్డి, పి. బి. మాధవరావు, పి. సత్యనారాయణ, నిర్వాహక కార్యదర్శులు :— కె. ఆర్. ఎన్. సత్యనారాయణ, జి. శ్రీనివాసరావు, ఎన్. శంకరరెడ్డి, ఐ. పుల్లంరాజు, ఆర్. వెంకటరామయ్య, కోశాధికారి :— శ్రీ కాశీం ఆలీ వీరుగాక కార్యవర్గ సభ్యులుగా 26 మంది ఎన్నుకోబడ్డారు.

సంయుక్త కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. కె. మూర్తి వందనసమర్పణ కావించారు.

ఫాసిస్టు, మత శక్తులను సహించేదిలేదు: శ్రీ బారువా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: దేశంలో ఫాసిస్టు, వేర్పాటు, మత, విధ్వంసక శక్తులను యింకే మాత్రం సహించేది లేదని హెచ్చరిస్తూ ప్రజలు యీ శక్తులను రూపుమాపాలని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. కె. బారువా కోరారు.

ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ కాంగ్రెస్ పక్షం వారు నిన్న తమకు సన్మానం జరిపిన సందర్భంగా మాట్లాడుతూ, దేశ సమగ్రతను, జకమర్యాన్ని, గౌరవాన్ని చెడగొట్టే వారు దేశ శత్రువులుగా పరిగణింప బడతారని ఆయన అన్నారు.

జనసంఘం ఢిల్లీ మున్సిపాలిటిని 8 ఏండ్లు పరిపాలించడం, తన ఎత్తులను విజయవంతం చేసుకోగలగడం ఢిల్లీ దురదృష్టం. ప్రజాస్వామ్య రక్షకుల మనే జనసంఘం వారే ప్రజాస్వామ్యాన్ని కత్తిపోటు పొడిచారు. జనసంఘ్‌కుగాని, ఆర్. ఎస్. ఎస్. కు గాని ఏమాత్రం అవకాశం లేదు. వీటిని ప్రజలు ఎంత త్వరగా రూపుమాపితే అంత మంచిది. అని శ్రీ బారువా అన్నారు. కాంగ్రెసు కృషిని వివరించారు.

క్రిమినల్ కేసు కొట్టివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 7 : 1973 మార్చి 11వ తేదీన బాపట్ల పట్టణంలో శ్రీ గోపాలం సాంబశివరావును కొట్టారనే కారణంగా క్రింది కోర్టులో శ్రీ కోన గోవిందరావుకు, మరి ఇద్దరికీ విధించబడిన శిక్షను హైకోర్టు రద్దు చేసింది. కేసు విచారించిన న్యాయమూర్తి శ్రీ మధుసూదనరావు శ్రీ గోవిందరావు దాఖలు చేసుకొన్న క్రిమినల్ రివిజన్ పిటిషన్‌ను అనుమతించారు.

నిందితుడు తనను కొట్టినట్లు ఫిర్యాదీ దాఖలు చేసిన కేసును విచారించిన బాపట్ల అదనపు మునిసిఫ్ మేజిస్ట్రేటు ముద్దాయిలకు వేర్వేరు జైలు శిక్షలు విధించారు. అపీలును విచారించిన గుంటూరు సెషన్స్ జడ్జి కూడా ముద్దాయిలు నేరం చేసినట్లు అభిప్రాయపడ్డారు. అందుమీదట హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేయబడింది.

క్రింది కోర్టుకానీ, అపిలేట్ కోర్టుగానీ, ఎందుకు అలస్యమైందా అన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోలేదని న్యాయమూర్తి శ్రీ మధుసూదనరావు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. ఫస్ట్ ఇన్‌ఫర్‌మేషన్ రిపోర్టులో 8 మంది నిందితులను మొత్తంగా ఇరికించటంలో గల లోటుపాటులను కూడ క్రింది కోర్టులు పరిశీలించ లేదని ఆయన అన్నారు.

ప్రాసిక్యూషన్ వారు పేర్కొన్న పద్ధతిలో నిందితులు ఈ సంఘటనలో వ్యవహరించారని ఖచ్చితంగా చెప్పటం కష్టమని న్యాయమూర్తి తమ తీర్పులో అభిప్రాయ పడ్డారు.

పుస్తకములు

వాత్స్యాయన కామ సూత్రాలు : సెక్సు విజ్ఞానానికి మొదటి మెట్టు. సుమారు 300 పేజీలుగల పుస్తకం బొమ్మలతో వె. రు. 10లు. పోస్టేజి అదనం. బాంబరవ్యూరి బుక్ డిపో, మద్రాసు-1.

తల నొప్పా?

2 ఆస్ప్రో తీసుకోండి

ఆస్ప్రో అతితీవ్రంగా తొలగించును

ASPRO Nicholas

ఆంధ్రపత్రిక

శ్రీ 'నల' నామ సంవత్సర పంచాంగం

క్రొత్త సంవత్సరంలో ఉగాది పండుగకు ప్రతి యింటికి పంచాంగము అవసరముంటుంది. చాలాకాలంగా ఆంధ్రపత్రిక పంచాంగం ప్రఖ్యాతి చెందియున్నది.

బ్రహ్మశ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తి శాస్త్రి సోదర సిద్ధాంతులచే గుణించబడిన మా "నల" నామ సంవత్సర పంచాంగము త్వరలో వెలువడనున్నది. మీ ప్రతిని మా న్యూస్ ఏజంటువద్ద వెంటనే రిజర్వు చేసుకొనగోరుచున్నాము.

వెల. రూ. 2/-లు, పోస్టులో పంపుటకు 3-40.

వివరములకు :

మేనేజరు, ఆంధ్రపత్రిక

గాంధీనగరం, విజయవాడ-3.

బషీర్‌బాగ్, హైదరాబాద్-29

"అమ్మా! మా నడవడిలో అపవిత్రత ఉండొచ్చు
కాని యిదిమాత్రం అపవిత్రం కాదమ్మా
నువ్వు పంచి యిచ్చిన రక్తాన్ని అమ్మి
ఆడంబరతో యీ చీర కొనుక్కొచ్చామమ్మా—"

పద్మశ్రీ పిక్చర్స్

శ్రీ శ్రీలత అందరూ బాగుండాలి

VEEKAY దర్శకత్వం పి. పుల్లయ్య సమర్పణ వి. వెంకటేశ్వర్లు

శనివారం బషీర్‌బాగ్ ప్రాంతంలో సంభవించిన రెండు 'రోడ్డుప్రమాదాలు'. ఆర్. టి. సి. బసు ఒక మోటారు సైకిలు గుద్దుకొన్న సంఘటనలో ఆ సైకిలుమీదవున్న, ఒక అబ్బాయికి, అమ్మాయికి. గాయాలు అయాయి. ఒక బైసికిల్ లారీకిందపడిన సంఘటనలో సైకిలుకు దెబ్బలు తగిలాయి. ముగ్గురినీ ఆస్పత్రికి తీసుకువెళ్ళారు

బొలారం జూనియర్ కళాశాలలో విద్యా వారోత్సవాలు

బొలారం, ఫిబ్రవరి 7: విద్యావారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక ఎల్. ఆర్. ఎస్. ప్రభుత్వ జూనియర్ కళాశాలవిద్యార్థులు యూత్‌సెల్ గ్రామం వద్ద ఒక పర్యాంగు రోడ్డును బాగు చేశారు.

గ్రామ సర్పంచ్ శ్రీ మల్లారెడ్డి విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కలిగించారు.

ఈ సందర్భంగా ఈ కళాశాలలో పుస్తక బాంకు, విద్యార్థులకు సహకార సంఘాలను నెలకొల్పారు. పుస్తక బాంకుకు శ్రీ జవారి లాల్ సూదన రు. 201 విరాళం ఇచ్చారు. శ్రీ వెంకటరామయ్య రు. 76 విలువగల పుస్తకాలు బహూకరించారు. ఈ పుస్తక బాంకుకు జిల్లా విద్యాశాఖాధికారిని శ్రీమతి కమల ప్రారంభోత్సవం జరిపారు. తాసిల్ మండలి సభ్యుడు శ్రీ డి. రామచంద్రం ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. రాజన్న స్వాగతం చెప్పారు. విద్యార్థి శ్రీ ఎమ్. రమణలాల్ వందన సమర్పణ చేశారు.

శింగనమల

శింగనమల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యావారోత్సవాలు నిర్వహించారు.

సభకు తాలూకా సమాచారశాఖ అధికారి శ్రీ ఎన్. కొండన్న అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ సురురాజు స్వాగతం చెప్పారు. శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగించారు.

ఆదోని

ఆదోని టి. జి. ఎన్. పి. ఉన్నత పాఠశాలలో శ్రీ టి. జి. వెంకటయ్య అధ్యక్షతన విద్యా వారోత్సవాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థుల కూచాడి సంఘం, ఉన్నత బాలుర సెకండరీ, ఎల్. సమన్వయం చేశారు.

పాత కాంగ్రెస్ వ్యక్తిత్వం అంతరించటం తథ్యం: హితేంద్రదేశాయ్ హెచ్చరిక

అహమ్మదాబాద్ : ఫిబ్రవరి 7 : జనతా ఫ్రంట్‌కు ఫెడరల్ వ్యవస్థ ఏర్పాటు కావడంలో, పాత కాంగ్రెస్ తన అస్తిత్వాన్ని కోల్పోయి మత శక్తులు, వేర్పాటు శక్తులు స్థానంచే కొత్త పార్టీలో విలీనమై పోగలదని తాము చేసిన హెచ్చరిక నిజమైందని గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ ఇలా తెలిపారు వారితో అన్నారు.

తమ పార్టీ వ్యక్తిత్వాన్ని కోల్పోబోదని పాత కాంగ్రెస్ నాయకులు పడేపడే చెబుతున్నా వాస్తవం బయట పడ్డదని ఆయన అన్నారు.

జనతా ఫ్రంట్‌కు ఫెడరల్ వ్యవస్థ ఏర్పడట మన్నది నాటకంలోని ప్రథమ అంకం మాత్రమేనని, చివరి అంకంకూడ త్వరలోనే ప్రదర్శింప బడగలదని ఆయన అన్నారు.

ప్రజా స్వామ్యంలో ఒక విధానం, కార్యక్రమం ప్రతి పదికన్నా వివిధ ప్రతిపక్షాలు కలిసి ఒకే ప్రతిపక్షంగా ఏర్పడ దలిస్తే అందుకు అభ్యంతరం ఏమీలేదనీ, కొత్త పార్టీలో చేరి దలుస్తున్న కొందరి ఎడల తమకు వ్యతిరేకత కూడ లేదనీ ఆయన వివరించారు. అయితే ప్రజాస్వామ్యం, సోషలిజం, లౌకిక వ్యవస్థలంలో నమ్మకం గల వేలాది పాత కాంగ్రెస్ కార్యకర్తలు తాము కొత్తపార్టీలో చేరి మత శక్తులతో, వేర్పాటు శక్తులతో కలిసి పని చేయాలా అక్కర లేదా అన్న విషయాన్ని ఆలోచించుకోవలసి వుంటుందనీ, వారు ధైర్యంగా ఒక నిర్ణయం చేయవలసిన సమయం వచ్చిందనీ శ్రీదేశాయ్ అన్నారు. ఈ సమయంలో వారు బలహీనత, పిరికి తనం ప్రదర్శిస్తే గుజరాత్ ప్రజలు వారిని క్షమించ బోరని ఆయన హెచ్చరించారు.

కె.ఎం.ఎల్.పి. సభ

అహ్మదాబాదు, ఫిబ్రవరి 7 : కిసాన్ మజ్దూర్ లోక్ పక్ష (కె. ఎం. ఎల్. పి.) సర్వసభ్య సమావేశం ఫిబ్రవరి 11న ఇక్కడ జరగనున్నదని, రాష్ట్రంలో జనతాఫ్రంటు ప్రభుత్వంలో మన పార్టీ సంబంధాలు గురించి చర్చిస్తారని కె. ఎం. ఎల్. పి. అధ్యక్షుడు శ్రీ విఠల్‌దాస్ పటేల్ తెల్పారు.

ఆయన నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, ఫిబ్రవరి 9న కె. ఎం. ఎల్. పి. నిర్వాహకులు, పార్టీ శాసనసభ్యులు సమిష్టి సమావేశం కూడ నిర్వహించి జనతాఫ్రంటు గురించి చర్చిస్తారని తెల్పారు.

ప్రభుత్వం పని చేస్తున్న తీరు పట్ల సోమవారం ప్రారంభమవుతుంది.

తమ పార్టీకి లాభాలంగాన్ని కలిగించినట్లు ఆయన తెలుపుతేశారు.

ప్రజలు ప్రభుత్వానికి పట్టాలు ఇవ్వడానికి లోగడ పార్టీ చేసుకున్న నిర్ణయాన్ని పునఃపరిశీలించి ఇటీవల కొందరు పార్టీ కార్యకర్తలు, తమకు సభ్యులు కోరలు.

స్పీకర్ తొలగింపునకు కాంగ్రెస్‌వారి నోటీసు

అహ్మదాబాద్, ఫిబ్రవరి : 7 గుజరాత్ శాసనసభ సభాపతి శ్రీ కుంజన్‌లాల్ దోషి తమను పదవి నుండి తొలగించాలని కోరే తీర్మానపు నోటీసును యిచ్చారు కాంగ్రెసు సభ్యులు. రాజ్య సభ సెక్రటేరియట్‌కు పంపారు.

గుజరాత్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశం సోమవారం ప్రారంభమవుతుంది.

20 రూపాయల బిస్కట్ నోటు మార్పుటకు ప్రయత్నించిన వ్యక్తి అరెస్టు

వెంకటగిరి, ఫిబ్రవరి 6 : వెంకటగిరి పట్టణపరిధిలో ఆవుల వెంకట్రాయుడనే వ్యక్తి, 2.2.76 న 20 రూపాయలనోటు పోలికలగిన బిస్కట్ నోటును స్థానిక స్టేటు బాంకులో చిల్లరకొరకు మార్చుకొనుటకు పోయినప్పుడు బాంకి సిబ్బంది ఆతనిని అనుమానించి పోలీసువారికి అప్పగించగా ఆ వ్యక్తిని వెంకటగిరి పోలీసువారు అరెస్టు చేసి మేజిస్ట్రేటుకు పంపారు. దర్యాప్తు కొనసాగుతున్నది. (స్వ. వి.)

హమీద్ బుఖారి మృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: జనాబ్ సయ్యద్ 11 వ సాహ్ ఇమామ్, సయ్యద్ హమీద్ బుఖారి నేడు ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 83 సంవత్సరాలు.

Do you know that India's best-selling Rum is Khoday's Hercules XXX Rum?

Hercules XXX—the rum that packs extra punch in every peg. Often imitated but never equalled. A rum for those who won't have anything less than the best—yet it is within the easy reach of all. Is it any wonder Hercules XXX Rum is India's best-selling rum?

A quality product from: The House of Khodays Estd: 1894

Manufactured by: KHODAY INDUSTRIES PVT. LTD. Bangalore

Focus.KIP.2489

గంటల పంచాంగం

శ్రీరాక్షస నం. మాఘ శుద్ధ అష్టమి
1976 ఫిబ్రవరి 8 ఆదివారం
శుద్ధ అష్టమి తె. 4—35, భరణి సా. 6—24, వర్జ్యం లేదు.
1976 ఫిబ్రవరి 9 సోమవారం
శుద్ధ నవమి తె. 6—03, కృత్తిక దా. 8—38, వర్జ్యం ఉ. 7—31 ల 9—16కు.

శివలెంక శంభు ప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరు లేదుని యెంచరించి
నరవర యౌప్రియము లన మనంబునకగు దా
నొరులకు నవి సేయుకునికి
పరాయణము పరమ ధర; (పథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ రాక్షస సం. మాఘశుద్ధ లక్ష్మి
ఆదివారం

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైలుమార్గాలు

ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించవలసిన కొన్ని కొత్త రైలు మార్గాలను గురించి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు త్వరలోనే ఢిల్లీ వెళ్ళి రైల్వేబోర్డు సభ్యులతో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు ఈ మధ్య రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు. ఇందుకు నాందిగా మొన్న 6వ తేదీన ముఖ్యమంత్రి హైదరాబాదులో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో సమాలోచనలు జరిపినట్లు కూడా తెలియవచ్చింది. కేంద్రం వైఖరి మూలంగా కొంత కాలంగా విస్మరించబడిన కొత్త రైలుమార్గాల నిర్మాణం తిరిగి పునరుద్ధరించి, రాష్ట్ర అవసరాలను సాధించాలని ముఖ్యమంత్రి పూనిక వహించడం ప్రశంసనీయము.

ఆంధ్రప్రదేశ్ పెద్ద రాష్ట్రాలలో ఒకటి అయినప్పటికీ రాష్ట్ర విస్తీర్ణాన్ని బట్టిగాని, రవాణా, ప్రయాణ అవసరాల దృష్ట్యా గాని రైలు మార్గాల విషయంలో ఏమంత పెద్దది కాదనే చెప్పాలి. స్వాతంత్ర్యం రాకపూర్వం సంగతి ఏమైనా, ఆ తర్వాత, ముఖ్యంగా ప్రత్యేక రైల్వే మండలం ఏర్పాటు అనంతరం కూడా, పరిస్థితిలో వచ్చిన పెద్ద మార్పేమీ లేదు కడచిన 15—20 ఏళ్ళుగా, రాష్ట్ర ప్రభుత్వం కొత్త రైలు మార్గాల నిర్మాణావసరం గురించి పదేపదే కేంద్రం దృష్టికి తెస్తూ కనీసం ముఖ్యమైన ఏడు కొత్త మార్గాల నయినా నిర్మించాలని కోరినప్పటికీ, ఒకటి కూడా ఇంతవరకూ నిర్మించబడనేలేదు ఈ లోగా దేశంమొత్తంమీద రైలు మార్గం నిడివిని దాదాపు రెండు వేల కిలోమీటర్ల వరకూ పెంచినా, దక్షిణాదిన విరుధ్‌నగర్—మన్మాడ్, సేలం, బెంగుళూరు, మంగుళూరు - హాసన్ వంటి కొత్త రైలు మార్గాలు నిర్మించబడినా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం జంట మార్గాల నిర్మాణం, ఏవో కొన్ని మీటర్‌గేజ్‌లను బ్రాడ్‌గేజ్‌లుగా మార్చటం మినహా మరేమీ జరగలేదంటే అతిశయోక్తి కాదు విజయవాడ—మద్రాసు రైల్వేమార్గం విద్యుదీకరణ ప్రారంభమైన మాట నిజమే కాని ఉన్నదానిని ఆధునికీకరణ చేయడం తప్ప, అది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తోడ్పడే కొత్త రైలు మార్గం కానేరదు. పోతే ఒంగోలు నుండి నాగార్జునసాగర్ మీదుగా సికింద్రాబాదుకు కొత్త మార్గం నిర్మించాలన్న ప్రతిపాదనకు, నడికుడి—శ్రీనగర్ మార్గంగా మార్చివేసి అతి కష్టంమీద ఆమోదించారు కాని, అది కూడా నిధుల కొరత వల్ల నత్తనడక సాగిస్తుండటంచేత, ఎప్పటికి పూర్తి కాగలదో చెప్పలేము కొత్త రైలు మార్గాల విషయంలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఇది. ముఖ్యమంత్రి తాము జరపబోయే చర్చలో ఈ పరిస్థితిని కేంద్రం దృష్టికి తెచ్చి ఇంతమటుకు రైల్వే సౌకర్యాల విషయంలో రాష్ట్రంపట్ల చూపిన అశ్రద్ధ గురించి గట్టిగా చెప్పగలరని అనుకోవచ్చు. ఇప్పుడు చేపట్టిన పనులను త్వరితంగా పూర్తి చేయమని కోరడంతోపాటు, మరికొన్ని కొత్త మార్గాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది. వాటిలో, కల్యాణదుర్గం మీదుగా గుంతకల్లు నుంచి మడక శిరవరకూ రైలు మార్గం నిర్మాణం, ద్రోణాచలం-గుంటూరు మధ్య, సికింద్రాబాదు-బెంగుళూరులమధ్య బ్రాడ్‌గేజి, మైదుకూరు మీదుగా గుంతకల్లు నంద్యాల మధ్య రైలు మార్గ నిర్మాణం, నిజామాబాదు-రామగుండం మధ్య, కొవ్వూరు భద్రాచలం మధ్య బ్రాడ్‌గేజి సికింద రాబాదులో వర్తులాకార మార్గ నిర్మాణం మొదలైనవి చేరివున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి. ఈ మార్గాలన్నీ ముఖ్యమని, రాష్ట్రంలో బాగా వెనుకబడి వున్న తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికివి తోడ్పడగలవని అనుకోవడంలో సందేహంలేదు. అయితే వెనుకటి వలెనే, కేవలం ప్రతిపాదనలు పంపడంతోనే తృప్తిపడినా, లేక ధనాభావం వాదానికి వెరచి పని సంక్షేపించుకున్నా ప్రయోజనం ఉండదు. ధనాభావం అన్నది పరిపాటి వాదనే గనుక, రాష్ట్ర అవసరాలను గురించి కేంద్రానికి నచ్చచెప్పడానికి పట్టుదలతో కృషిచేస్తే, అన్నీ గాకపోయినా వీటిల్లోకొన్నింటినైనా సానుకూలం చేసుకొగలవీ లేకపోలేదు.

రాష్ట్ర సాంస్కృతిక సంపద పరిరక్షణ

ఆంధ్రప్రదేశ్‌లోని సమాజపరిస్థితి సాంస్కృతిక వారసత్వాన్ని వివిధ పాఠశాలలు, కళాశాలలు, సర్వవిద్యాలయాల విద్యార్థులలోనూ పెంపొందించగలిగేవిధంగా, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని పరిశోధనా, రాష్ట్రప్రభుత్వ పురాతత్వ శాఖ, సహకారంతో భారత పురాతత్వ సర్వేక్షణ సంస్థ, భారతీయ సేవా సదనం (ఎన్. ఎస్. ఎస్) క్రింద పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు తిరుపతిలో ఒక పురాతత్వ ప్రదర్శనను ఏర్పాటు చేసింది. మన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలందరికీ సులభతరమయిన భాషలో తెలియజెప్పడం ఆవశ్యకమన్న భావన ఈ కార్యక్రమానికి పేరిగా యిచ్చింది.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని గ్రంథాలయ అనుబంధ భవనంలో ఈ ప్రదర్శన ఏర్పాటయింది. పురాతనకాలం నాటి అవశేషాలుగా లభ్యమయిన వస్తువులు, రాజకీయ చరిత్ర, దేవాలయాలు, శిల్పాలు మొదలయిన వాటిని గురించి వివరించే సచిత్రములు (చార్టులు) ఈ ప్రదర్శనలో ఉన్నాయి.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ కె. సచ్చిదానంద మూర్తి ప్రదర్శనను ప్రారంభించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. అన్నారావు సభకు అధ్యక్షత వహించారు. సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ శ్రీ జి. కె. శర్మ స్వాగతంపలికి, ఈ కార్యక్రమం లక్ష్యాలు, ప్రదర్శించబడిన వాటి ప్రాముఖ్యాన్ని వివరించారు. రాష్ట్ర పురాతత్వ శాఖ రిజిస్ట్రేషన్ అధికారి శ్రీ సి. రామచంద్రమూర్తి వందనసమర్పణ చేశారు. జనవరి 30వ తేదీన జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం జనగణమనతో ముగిసింది.

ఫిబ్రవరి 8వ తేదీవరకు ఈ ప్రదర్శన కొనసాగుతుంది. ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రజలు ఈ ప్రదర్శనను దర్శించవచ్చు.

ఈ కార్యక్రమంలో రెండవ భాగంగా రాష్ట్రంలో పురాతత్త్వం ప్రాధాన్యం గల ప్రాంతాలను గురించి ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ప్రముఖుల ప్రసంగాలు ఏర్పాటయ్యాయి. ఫిబ్రవరి 1వ తేదీన ఈ ప్రసంగాల పరంపరకు డీఫార్ మాజీ గవర్నర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రారంభోపన్యాసం చేశారు. సుసంపన్నమయిన భారతీయ సాంస్కృతికవారసత్వాన్ని యువకులయిన విద్యార్థులు, పరిశోధకులు సంపూర్ణంగా అధ్యయనం చేయాలని ఆయన కోరారు. కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. డి. బాలసుబ్రహ్మణ్యం ఆగమశాస్త్రాన్నిగురించి తమ ప్రసంగంలో శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేశారు.

ఆ తర్వాత సుప్రసిద్ధ పురాతత్త్వ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. సుబ్రహ్మణ్యం నాగార్జునకొండ ప్రాశస్త్యాన్ని గురించి ప్రసంగిస్తూ అది గొప్ప శైవక్షేత్రమని, శివుడు, విష్ణువు, కార్తికేయుడు, దేవసేన మొదలయిన దైవాల అద్వితీయమయిన ఆలయాలు యిక్కడ ఉన్నాయని తెలియజేశారు.

మరుసటిరోజు, గుంటూరు పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్‌లో ప్రాచీన భారత చరిత్ర, పురాతత్త్వశాస్త్రశాఖ ఆచార్య డాక్టర్ ఆర్. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన సభలో నూపరం పెండింగ్ ఆర్కియాలజిస్ట్ శ్రీ జి.కె. శర్మ 'గుడిమల్లంలోని శివాలయం'' త్రవ్వకాలను గురించి వివరించారు. ఇక్కడ సువర్ణముఖినదీ పరిసరాలలో రాతియుగపు పరికరాలు లభించాయని ఆయన తెలిపారు. గుడిమల్లం ఆలయంలో శివలింగం, ఒక దానిలో ఒకటి అమరిపోయి 'యోని'రూపాన్ని స్పష్టంగా చేసే శిలాచక్రాల మధ్య నెలకొల్పబడిందని లింగస్వరూపం 'పూర్ణరేత' రూపంలో వున్నదని ఆయన చెప్పారు. ఇది క్రీస్తుపూర్వం 3—1 శతాబ్దాల మధ్య కాలం నాటిదని ఆయన తెలిపారు.

తొలిరోజుల్లో యిక్కడ ఆలయం, అభిషేకాలు లేవని, శాతవాహనుల ఆలయం నిర్మించారని ఆయన చెప్పారు. ఆ తర్వాత ఎళ్ళవ, చాన, చోళరాజులు దేవాలయాన్ని విస్తృతం చేశారు. స్వామి పేరు పరశురామేశ్వర. ఈ శివలింగం విశిష్టతను ఆయన స్లైడ్స్ ప్రదర్శనతో వివరించారు.

ఈ ఆలయంవద్ద జరిగిన త్రవ్వకాలు దక్షిణాదిన బ్రాహ్మణేయ అవశేషాలకు సంబంధించి చెక్కు సమస్యను తేవనెత్తున్నాయని ఆయన అన్నారు.

కార్యక్రమం

వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఎన్. ఎస్. ఎస్. క్రింద జట్లుగా ఏర్పడి గుడిమల్లం, చంద్రగిరి దుర్గం (చిత్తూరు జిల్లా) వద్ద ఫిబ్రవరి 7, 8 తేదీలలో సమానా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇక్కడి పురుషోత్తమ స్థలాలను వారికి చూపి, వాటి చారిత్రక, శిల్పసంబంధమయిన, కళాసంబంధమయిన విశిష్టతను వారికి బోధ పరుస్తారు. స్థానిక ప్రజలకు వీటి ప్రాముఖ్యాన్ని, వాటిని పరిరక్షించవలసిన అవసరాన్ని వివరించడానికి విద్యార్థులకు శిక్షణనిస్తారు. రాష్ట్ర పురాతత్త్వ, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

వార్తలూ-కథలు

8-2-76 ఆదివారం మొదలు 14-2-76 శనివారం వరకు

* మేషం : (అశ్వి, భర, కృ 1 పా.)
విద్యా వైజ్ఞానికరంగంలో ఖ్యాతి లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో సాటివారిపోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

* వృషభం : (కృ 2, 3, 4 పా. రోహ, మృగ 1, 2, పా.)
మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాటివారిలో గౌరవం బాగుంటుంది. నూతన వ్యవహారాలు లాభించగలవు. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. మిత్రులకు సహాయంచేస్తారు. సంతోషకరమైన వార్తలను వింటారు.

* మిథునం : (మృగ 3, 4 పా. ఆర్ద్ర పున 1, 2, 3 పా.)
చికాకులకు గురి కాగలరు. కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో అనుకూలమైన మార్పులువస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. బంధు మిత్రులను కల్పుకుంటారు.

* కర్కాటకం : (పున 4 పా, పుష్య, ఆశ్లే)
వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం మధ్యలో అధికవ్యయం జరుగుతుంది. ప్రయోజనంలేని శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి.

* సింహం : (మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)
వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులనుకల్సుకొంటారు. దైవకార్యాలు నెరవేరతాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. ఆరోగ్యం బాగుండదు.

* కన్య : (ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)
అనుకూలమైన వార్తలను వింటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఆరోగ్యం బాగుంటుంది.

* తుల : (చిత్త 3, 4 పా, స్వాతి, విశా 1, 2, 3, పా)
సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. అనవసరమైన వ్యయం చేస్తారు. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి.

* వృశ్చికం : (విశా 4 పా, అనూ, జ్యే)
రావలసిన డబ్బు అందుతుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. ఎవరినీ విశేషంగా నమ్మడంతగదు. వారం ఆఖరులో వృత్తిలోనూతన నావకాశాలు లభిస్తాయి.

* ధనుస్సు : (మూల, పూ. పా, ఉ. పా, 1 పా)
అనవసరమైన సందేహాలు కలుగుతాయి. పుణ్యకార్యాలు చేస్తారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి.

* మకరం : (ఉ. పా, 2, 3, 4 పా, శ్రవ, ధని 1, 2 పా.)
వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు.

* కుంభం : (ధని 3, 4, పా, శత, పూ. భ 1, 2, 3 పా.)
స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. బంధువులను కల్సుకొంటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాటివారితో వాద ప్రతివాదాలు తగవు. పుణ్య కార్యాలు చేస్తారు.

* మీనం : (పూ. భ. 4 పా, ఉ. భ, రేవతి)
వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. దైవకార్యాలు నెరవేరతాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. నూతనవ్యవహారాలు లాభిస్తాయి.

రాశిఫలం

8-2-1976 ఆదివారం

శక సం. 1897 మాఘ మాసం 19

మేషం :— అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం :— అధిక వ్యయం జరుగుతుంది. ఆరోగ్యం బాగుండదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

మిథునం :— రావలసిన డబ్బును ఇతరులకి అందుతుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కర్కాటకం :— మీ కంటే చిన్నవారుకూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

సింహం :— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

కన్య — కొందరుమంది వ్యక్తుల విమర్శకు మీరు పాత్రులవుతారు. ప్రయత్నిస్తారు. ఆదరణ కలుగుతుంది.

తుల :— ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

వృశ్చికం :— ఇతరుల నిమిత్తం మీరు శ్రమపడవలసి వస్తుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

ధనుస్సు :— ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధి సాధిస్తారు. విలాస వస్తువులు కొంటారు.

మకరం :— సామాన్యమైన పనులకు కూడా చాలా కృషి చేయవలసి వస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

కుంభం :— సహవాసంలో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. సంతోషకరమైన సమాచారం అందుతుంది.

మీనం :— విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి.

-మహేష్.

చిత్రవిచిత్రం

స్నేహశీలి చౌదరి!

ఈ పటంలో కన్పిస్తున్న వ్యక్తిపేరు గూడూరు వెంకట్రామయ్య చౌదరి. దర్శకుడు ఈ రచన వదినుడు ఒక చిత్ర నిర్మాణానికి పుక్రమించాడు. చిత్రంపేరు "పెళ్ళాడే బొమ్మ"

దృఢ సంకల్పం, ప్రగాఢ నమ్మకం ఈ రెండే ఈ వ్యక్తిని చిత్ర నిర్మాతగా మార్చాయి. స్నేహంచేస్తే, ప్రాణ మిచ్చే స్వభావం, కమకసి ఇవన్నీ మిత్రులు సహకారం లభించింది. శ్రీయుతులు బి. ప్రభాకరరెడ్డి, జి. ఆనందమోహన్ చిత్ర నిర్మాణానికి తమ పెట్టలు నిచారు.

పై ముగురూ కల్సి స్థాపించిన సంస్థే పూర్ణశ్రీ మూవీస్. ఆ సంస్థ నిర్మించే చిత్రమే "పెళ్ళాడే బొమ్మ.

నిర్మాతగా మారిన చౌదరి నవయుగ ఫిల్మ్స్‌లో పుండటం మూలంగా ఎంతో అనుభవాన్ని సంపాదించారు. సినిమా రంగం గురించి తెలుసుకుని పూర్తిగా అవగాహన చేసుకున్నారు.

"పెళ్ళాడే బొమ్మ" చిత్రాన్ని దాదాపు పూర్తి చేశారు. తమ చిత్రాన్ని చక్కగా తర్చిదిద్దిన దర్శకుడు చక్రవర్తి, తమ యూనిట్‌కు, తమ చిత్ర సాంకేతిక నిపుణులకు, నటీనటులకు, అదృశ్యంగా తనకు అప్పుడప్పుడు తమ అమూల్య సలహాల నిచ్చిన మిత్రులకు, పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెల్పుకుంటున్నారు చౌదరి. ప్రేక్షక కోటికి ఈ మొదటి ప్రయత్నాన్ని ఆశీర్వదించి, ఆదరిస్తారని విశ్వసిస్తున్నారు వెంకట్రామయ్య.

భారతి, రంగనాథ్, విష్ణువర్ధన్ గిరిబాబు, నాగభూషణం, అల్లు, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, ఆనందమోహన్, గోకిన రామారావు, రాజశ్రీ ముఖ్య పాత్రలను పోషించిన ఈ చిత్రానికి సత్యం సంగీతం, కప్పర్తి చాయ, దేవేంద్ర రచన సమకూర్చారు. సప్తపదులుడు చౌదరికి సత్ఫలితం కలగాలని ఆశిద్దాం.

-శ్రీనివాస్

విజయవాడ "నవయుగ" ప్రొడక్షన్స్ తొలి చిత్రాన్ని బొంబాయిలో హిందీ భాషలో నిర్మిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని చిత్ర నిర్మాతలు బొంబాయి వెళ్ళి హిందీ చిత్రాన్ని నిర్మించటం యిదే ప్రథమమని చెప్పవచ్చు. వీరు నిర్మించే ఈ హిందీచిత్రం పేరు "బుజదిల్"

చెప్పండి...

"మా ఆవిడ సినిమాకి వెళ్దాం అంది. అలాగే, రెడీగా వుండు, ఇప్పుడే వచ్చేస్తా అని చెప్పి వచ్చేశా!"

విద్యార్థిలోకం

కుటుంబంలో క్రమశిక్షణ!

పెద్దవాళ్ళ అభిప్రాయాల ప్రకారం శాస్త్రోక్తంగా వివాహం చేసుకుంటే మంచిది. విద్యార్థులు చాలా మంది తొందరపడి ప్రేమ వివాహాలు పెద్దలకు తెలియకుండా చేసుకుంటున్నారు. అదంతా మంచిది కాదంటోంది. శ్రీదేవి ఆదివారం (రేపటిరోజు) మారిన సైన్ సైన్టిస్ శశికళ! ఈమె స్పెల్లింగ్ కాలేజిలో సైన్స్ బి.కాం. చదువుకుంటోంది.

వివాహం చదువుకి ఎటువంటి ఆటంకం కలిగించదని ఈమె అభిప్రాయం. కాని కొందరికి పరిస్థితులు చదువుకి ఆటంకం కలిగిస్తాయి. అదు మాత్రం చదువు ఆపడట!

కాలంతోపాటు పద్ధతులు కూడా మారాలి. పిల్లల విషయంలో పాత కాలం పద్ధతులలో ఉంటే బాగా వెనుకపడిపోతుంది. మధ్యరకం కుటుంబంలో లెక్కువమంది పిల్లలుంటే ఆర్థికంగా లాకుటుంబం బాధపడుతుంది. పిల్లల్ని పెంచడానికి తల్లిదండ్రులకు శక్తి ఉంటుంది. ఒక ఇందిరాగాంధీని తీసుకోవచ్చు. ఆవిడ తన ఇద్దరు కుమారులను పెంచిదిద్ది బాధ్యతల్ని చేసింది అన్నది కుటుంబ నియంత్రణమీద సదభిప్రాయమున్న ఈ అమ్మాయి. పాపం లాగుడు, నాన్ పెడ తీసుకోదు!

బొమ్మలు వేయటం అంటే సరదా! కాని పటంలో ఆ బొమ్మల్ని ఎప్పుడూ ప్రదర్శించలేదు. ఆ కళను అభివృద్ధి చేసుకోవాలని నా ఆశయం. ఇంటికి చక్కగా అమర్చబోవటం అంటే నాకు చాలా ఇష్టం అంటోంది పేరులోనే కళ ఉన్న శశికళ!

ప్రతి కుటుంబంలోనూ క్రమశిక్షణ ఉంటే దేశంలో కూడా క్రమశిక్షణ ఉంటుంది. మన ప్రధాని దేశంలో క్రమశిక్షణకోసం తీసుకుంటున్న చర్యలు శశికళకు నచ్చాయట!

శ్రీమతి అయినా కూడా డిగ్రీ పూర్తి చేసి తరువాత ఉద్యోగం చేస్తానంటున్నది శశికళ!

-కృష్ణాజి.

మాడూరిసమస్య

కోడుముంజ సమస్య
(10 రు. బహుమతి పొందిన లేఖ)

సూర్యాగ్రామంలో వంద కుటుంబాలు. 60 కిలోల పంచదార కోటా, అందరికీ సరిపోవటం లేదు.

పి. పరశయ్య, కోడుముంజ, నిరిల్లా తాలూకా, (కరీంనగర్)

విలాస లైబ్రరీ

మా గ్రామ పంచాయతీ లైబ్రరీ పుస్తకాలు చచ్చే స్థితిలో ఉన్నాయి. విలాస, అమరావతం తాలూకా, (తూ. గో.)

మల్లెల కొరత

జనాభా 3000 మాకు హైస్కూలు లేకపోవడం వల్ల ఇద్దరు పోతుంది పిల్లలు. వారు కాలంలో దాదాపుగా ఉంటుంది.

కుమారి డి. రాణి, తేర్ దారా తాలుక్యగారు, నల్లగొండ, తిరువూరు తాలూకా, (కృష్ణా)

వరంగల్ జిల్లాలో ఇనుపగనులు.

హైదరాబాదు, ఫిబ్రవరి 7: వరంగల్ జిల్లా, వెల్‌చల్ ప్రాంతంలో ఇనుప ఖనిజం గనులున్నట్లు తెలిసిందని పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ సి. హెచ్. వెంకటరావు నిన్న శాసనసభలో చెప్పారు.

జగ్గయ్యపేట రాయదుర్గం ప్రాంతాలలో కూడా ఇనుప ఖనిజపు గనులు కనిపించాయని, రామదుర్గం దగ్గర యీ గని తవ్వకం పనులు జరుగుతున్నాయని ఆయన చెప్పారు.

అయోధ్యా కాండ
యామిజోల పద్మనాభస్వామి

[సశేషం]

6 వ సర్గ

కృత్వా సమ్పూజ్యవీరశ్చ
ధనుర్గాండీవ సంజ్ఞితమ్
రామస్తు: పుత శ్రీమాన్
సౌత్రై రామాభిషేచనే 17

రామపట్టాభిషేకం ఉద్దేశించి పౌరులు పరమానందం భరితులై రాజ మార్గములు పువ్వులు చల్లి, కమ్మని పరిమళం నిండుకునేటట్లు చందన జలంతో తడిసి పూలమార్గంలో, ఎగురు ధ్వజములతో సువాసితం చేశారు.

ప్రకాశ కరణ్యాంచ
వివాహాన శంకరమ్
తోరణ్యాన్ప్రతిష్ఠాప్య చక్రుః
రామధ్వజ సర్వశః 18

అభిషేకం అయిన తరువాత పూజ చేసే రాముణ్ణి ముక్కులనా ప్రదర్శించే కోరికతో రామధ్వజంలో ప్రతి సంధి నీరుగార్చేటా చెట్లన్నీ తీసి తోరణాలు కట్టారు.

(అప్పటికి ప్రజలు పరిపరిగతే రాముణ్ణి కన్నారా చూడాలని ఉత్సాహం రాజని నిలబడినవే రకపాలు చెట్టుకి కట్టి పెట్టారు.

శ్రీ పేరు తోరణాలు కట్టారు మరుసటి రోజు పెద్దవాళ్ళు పిల్లలు, రాముడి తలపడం చేస్తున్నారు. ఈ ఆలోచనలు పూర్వకుం సంప్రదాయాన్ని అనుసరిస్తున్నవాడు.

పత్రేష్వాను గృహీతాస్త్ర
ధన్వా రాజీవలోచనః
చిరాయ భవితా గోప్తా
పృష్ట లోకురాపరః 22

రాముడు పరిపాలన చెయ్యడములో ఉత్తమ పరిజ్ఞానకలవాడు, ధర్మమును రక్షించడములో సమర్థుడు. ఇంత కాలానికి మనకి ప్రభువుకలిగాడు. ఇలాగే ఎంతోకాలం పరిపాలన చేస్తూ ఉండాలి. మన కోరిక పలించింది. దశరథ మహారాజ రామములో దైవం మనకు అనుగ్రహించాడు.

అగుద్దరమన విద్యాన్
ధర్మాత్మా భ్రాతృవత్సలః
యథాలు భ్రాతృషు స్నిగ్ధ
స్తథాస్మాస్వపి రాఘవః 23

ఏ పరిస్థితిలోనూ రాముడు మానవికి నైతిక ధర్మాన్ని సందిగ్ధ పరిచి పోదుంటాడు. అమితమైన ప్రేమకలవాడు. తమ్ములను ప్రేమించేటట్టే మనలను కూడా ప్రేమిస్తూ ఉంటాడు. అలాటి ప్రేమమూర్తి రామమూర్తి రాజవుతున్నాడు. మన అదృష్టం పరిండింది.

ఫిలిం డైరెక్టర్ ఘటక్ మరణం

కలకత్తా, ఫిబ్రవరి 7: ప్రఖ్యాత చలనచిత్ర దర్శకుడు శ్రీ రిత్విక్ ఘటక్ స్థానిక ఆస్పత్రిలో నిన్న సాయంత్రం మరణించారు.

ఆయన నిర్మించిన 'అజాంత్రిక్' అనే చిత్రంతో 1959లో మొట్టమొదటిసారిగా ఆయనకు గొప్ప ప్రజాదరణ లభించింది. చాలా డాక్యుమెంటరీ చిత్రాలను కూడా నిర్మించారు. కొంతకాలం పూణే ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌కు ప్రిన్సిపాల్‌గా పని చేశారు. చలన చిత్రకళకు ఆయన చేసిన సేవను పురస్కరించుకుని ప్రభుత్వం 'పద్మశ్రీ' కూడా ప్రదానం చేసింది. ఆయన వయసు 51 సంవ. భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

ఆంధ్ర భాషా వికాసము

ఆర్యా, ఆంధ్రపత్రిక 9.1.76లో విన్నపం పేరిట పులిచెర్ల సాంబశివరావుగారు చేసిన సూచనలు కొంచెం అసమంజసంగా కన్పిస్తున్నాయి. ఆంధ్రులమైన ఉండి ఆంధ్ర భాషా వికాసాన్ని ఆశించటంలో తప్పేమీలేదు. కాని పీరియడ్లు కేటాయింపు గురించి చెబుతూ ఇంగ్లీషుతో సమానంగా తెలుగుకి పీరియడ్లు ఉండాలని వారు సూచన చేశారు. అయితే విద్యాలయాల్లో కేటాయించిన పీరియడ్లతోనే భాషా వికాసం జరుగుతుందా అని నా సందేహం. పాఠ్య పుస్తకాల నిర్ణయం గురించి వివరిస్తూ ఒక చోట తీసివేసిన పుస్తకం మరోచోట టెక్స్ట్ బుక్‌గా ఉండటం గురించి ప్రస్తావించారు. అది విచిత్రమైన విషయమేమీ కాదనుకుంటాను. మూడు విశ్వవిద్యాలయాల్లో మూడు రకాలైన పాఠ్య ప్రణ

ఉస్మానియా బి. ఏ. పార్టు-2 ఫలితాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 7: ఉస్మానియా విశ్వవిద్యాలయం గత నవంబరు—డిసెంబరులో నిర్వహించిన బి. ఏ. పార్టు 2 (రెగ్యులర్) పరీక్షలో కృతార్థులయిన విద్యార్థుల (క్రమ సంఖ్యల వివరాలు దిగువ ప్రచురించబడినవి.

మొదటి డివిజన్

11286 వి. లక్ష్మణ రెడ్డి. (అర్ట్ సైన్సు కాలేజి—నిజాంబాదు.

11145 నీలకుమార్, నిజాం కాలేజి, హైదరాబాదు.

11146 లక్ష్మీ వెంకటేశ్వర్లు, నిజాం కాలేజి, హైదరాబాదు.

9244 కె. సురేంద్ర, ఎస్. ఆర్. ఎల్. ప్రభుత్వ కళాశాల, కరీంనగరం.

రెండవ డివిజన్

9043 211 23 68 365 541 72 768 72 80 808 45 928.

10125 27 98 214 92 414 51 59 502 99 645 48 51 746 871.

11143 281 303 37 66 71 451.

పాస్ డివిజన్

9053 63 85 165 77 201 05 09 10 13 17 19 27 41 48 59 64 72 327 32 33 59 61 63 84 425 62 69 70 76 536 39 40 42 80 654 78 80 83 712 14 57 58 64 71 99 822 24 46 62 63 88 912 18 27 31 32 91.

10002 05 16 17 101 32 51 53 54 55 79 80 97 210 13 91 94 333 50 70 404 10 11 13 16 97 512 23 26 30 33 626 31 32 34 39 40 42 43 44 47 54 745 61 914 30 33 34 99.

11000 30 35 46 47 65 131 33 39 42 75 338 39 74 94 443 62.

పార్టులలో పాసయిన విద్యార్థుల నంబర్లు:

9002 06 08 09 10 13 14 15 16 17 18 44 48 52 54 64 69 70 71 72 74 81 82 86 87 90 92 94 96 97 106 08 09 10 11 13 14 22 24 25 36 38 40 41 42 43 44 45 46 47 48 49 50 59 62 83 85 87 88 220 21 43 45 46 49 53 67 70 73 78 81 83 84 85 87 89 90 95 97 98 99 300 01 02 03 04 06 07 09 10 11 12 28 36 39 41 42 46 47 48 50 68 70 75 79 86 91 94 97 98 99 401 03 04 16 17 18 28 30 31 33 38 39 40 42 43 46 48 50 51 52 53 54 55 56 57 61 63 64 65 72 73 75 77 80 81 82 83 85 92 93 94 95 96 97 502 09 12 18 22 23 24 34 37 43 45 48 49 51 57 58 68 69 84 85 88 89 91 92 93 94 95 96 98 99 600 03 04 05 21 23 24 44 74 75 77 79 84 85 86 89 91 94 98 99 700 01 02 03 04 05 06 18 20 27 29 30 31 32 33 35 36 37 51 52 53 57 58 59 61 62 38 39 40 42 44 46 48 63 69 73 75 76 77 81 86 88 93 95 96 821 25 26 27 31 37 39 40 47 56 64 67 68 69 72 73 74 75 76 77 78 79 80 81 83 84 85 86 87 915 22 23 25 26 29 37 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 74 76 77 79 83 84 89 97.

10018 19 21 22 23 24 25 26 29 31 41 65 75 91 93 102 03 08 09 12 13 15 31 34 35 37 39 40 42 43 56 57 74 78 81 82 87 89 91 99 203 08 09 12 15 18 19 21 22 23 24 55 67 68 69 70 71 87 317 24 26 28 31 32 34 39 48 49 51 52 53 54 55 56 63 64 69 71 72 73 74 75 76 77 78 80 81 82 83 84 86 88 90 92 94 95 401 07 12 18 19 20 26 27 28 30 32 33 41 42 52 55 56 60 61 65 66 71 72 73 75 76 77 78 81 83 85 86 87 88 89 93 94 95 96 98 503 04 05 06 07 09 10 13 21 25 27 28 29 35 36 37 38 40 41 43 45 46 47 49 51 53 54 55 56 60 63 66 67 72 75 78 79 80 81 82 84 86 87 88 89 90 91 93 95 97 600 01 03 04 05 06 07 08 10 11 12 13 15 16 22 23 30 33 35 41 49 53 55 56 57 58 61 67 69 70 74 75 76 77 78 79 81 82 84 86 87 88 89 94 95 97 99 700 02 05 06 07 08 09 10 11 12 13 16 18 19 20 22 23 25 28 29 33 41 43 44 48 49 50 54 55 63 65 71 72 74 78 79 80 83 94 804 06 21 23 25 27 28 29 33 36 37 39 40 41 47 50 52 53 55 57 67 68 69 70 74 75 76 79 83 84 85 96 98 915 17 20 29 35 38 39 43 47 49 51 52 55 57 58 60 62 63 64 71 77 85 86 88 92 93 98.

11003 04 05 06 07 09 10 11 12 13 18 29 31 33 34 37 41 42 49 56 67 70 75 82 88 99 106 07 09 10 11 12 13 16 23 27 29 30 34 35 36 37 41 44 47 63 64 66 74 76 77 81 82 86 88 83 86 94 96 201 04 05 08 10 13 15 16 21 29 31 32 33 34 37 42 44 46 47 79 80 81 83 85 88 89 90 94 95 314 15 18 22 23 24 26 36 40 41 43 44 49 52 55 56 57 67 70 75 78 79 80 81 83 85 88 89 90 96 419 24 32 39 46.

కింది నెంబర్లు గల విద్యార్థులు తమ కళాశాలల ప్రిన్సిపాలులను కలుసుకుని ఫలితాలు తెలుసుకోవాలి.

9168 252 61 94 525 75 791 833.

10309 627 902

11084 426.

మార్కులు జాబితాలు 15 తేదీ దాటాక ప్రిన్సిపాలులవద్దనుంచి పొందవచ్చును.

లంబాడీలకు సైకిల్ రిక్షాల పంపిణీ

వరంగల్, ఫిబ్రవరి 7 : స్టేటు బాంక్ ఆఫ్ హైదరాబాద్ హనుమకొండ బ్రాంచి వారు మంజూరుచేసిన రు. 16,125 లతో తీసుకున్న రిక్షాలను జిల్లాకలెక్టర్ శ్రీ ఎస్. రాజ్ 15 గురు లంబాడీవారికి పంచిపెట్టారు. బాంకు ఆవరణలో జరిగిన ఈ సభకు జిల్లాపరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ బి. జనార్దన్‌రెడ్డి అధ్యక్షత వహించినారు.

(స్వ. వి.)

రుసుం చలాన్లు, పత్రాలు అందని కారణంగా క్రింది నెంబర్ల ఫలితాలు నిలిపి వుంచబడినవి. వారు ఆ యా కళాశాలల ప్రిన్సిపాలులను కలుసుకుని అభ్యంతరాలు తొలగించాలి.

9151 56 57 236 349 407 642 721 22 23 24

10032 62 63 66 67 68 71 72 73 424 53 54 57 58 62 63 64 67 70 79 99 500 08 621 24 28 36 46 52 59 703 04 14 15 17 24 30 32 53 801 66 91 925 48

11002 43 48 121 40 55 84 95 296 384 463 464.

క్రింది నెంబర్లు గల విద్యార్థులు తమ కళాశాలల ప్రిన్సిపాలులను కలుసుకుని ఫలితాలు తెలుసుకోవాలి.

9168 252 61 94 525 75 791 833.

10309 627 902

11084 426.

మార్కులు జాబితాలు 15 తేదీ దాటాక ప్రిన్సిపాలులవద్దనుంచి పొందవచ్చును.

జాతీయ మహిళల కబడ్డీ పోటీలలో బంగారు పతకం గెల్చిన నగరపాలక సంఘం మేయర్స్ జట్టు. ప్రత్యేకాధికారి శ్రీ సరేంద్రలూథర్ మధ్య నున్నారు.

దేశంలో 67 లక్షల ఇళ్లస్థలాలు పంపిణీ

కొచ్చిన్, ఫిబ్రవరి 7 : దేశంలో యింత వరకు భూమిలేని పేదలకు 67 లక్షల ఇళ్ల స్థలాలు పంపిణీ చేయబడ్డాయని భారత ప్రభుత్వ భూ సంస్కరణల సలహాదారు శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

కేరళలో భూ సంస్కరణల అమలును గురించి శ్రీ ద్వివేదీ గడచిన నాలుగురోజుల్లో ముఖ్యమంత్రి శ్రీ అచ్యుత మీనన్ తోను, వివిధ స్థాయిలలోని రాష్ట్ర ప్రభుత్వ అధికారులతోను చర్చలు జరిపారు. 1976 జూన్ నాటికి భూసంస్కరణ కేసులు పరిష్కారం కావాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిందని చెపుతూ ఆయితే యీ విషయంలో గడువులేనిచో పని భారం దృష్ట్యా నిర్ణీత గడువులో యీ లక్ష్యం సిద్ధించక పోయినా ఆశ్చర్యం లేదని ఆయన అన్నారు.

గరిష్ఠ భూకమతాల నిబంధనల క్రింద ప్రభుత్వానికి అప్పగించబడిన 35 లక్షల ఎకరాల మిగులు భూములలో 3 లక్షల ఎకరాలు స్వాధీనం చేసుకోవటం జరిగిందనీ, 110 వేల ఎకరాలు భూమిలేని పేదలకు పంపిణీ చేయబడిందనీ ఆయన వివరించారు.

వర్షంవల్ల ఆటకు ఆటంకం

క్రైస్ట్‌చర్చ్, ఫిబ్రవరి 7 : భారత్—న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న 2 వ క్రికెట్ టెస్ట్ మాచ్ నేడు (మూడవ రోజు) వర్షంవల్ల ఆట సాగలేదు

సబ్బుల తయారీలో శాక తైలాల వాడకం తగ్గాలి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 : సబ్బుల తయారీలో వెజిటబుల్ నూనె వినియోగాన్ని తగ్గించటాన్ని గురించి గట్టిగా ఆలోచించవలసినదిగా పెట్రోలియమ్ శాఖమంత్రి శ్రీ కె. డి. మాలవియా ఆయిల్ టెక్నాలజిస్టులను కోరారు.

డిటర్జెంట్లకు, సబ్బులకు యిప్పుడు ఖనిజ తైలాలు వుండనే వున్నాయి' అని భారత ఆయిల్ టెక్నాలజిస్టుల సంఘం 31 వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ మాలవియా అన్నారు.

జంటనగరాలలో సినిమాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 8:

తెలుగు

ఇద్దరూ ఇద్దరే	వెంకటేశ, మీరా, అప్పారా, శోభన, అంజలి.
చక్రపాణి	కమల్
ఎదురులేని మనిషి	సాగర్
పిచ్చిమారాజు	సుదర్శన్—70, సత్య.
తెనాలి రామకృష్ణ	శాంతి, అలంకార్.
యవ్వనం కాటేసింది	ప్రభాత్,పారడైజు
పాడిపంటలు	సుదర్శన్—35, రాజేశ్వర్.
సొగ్గాడు	బసంత్, చిత్రా.ణి
ముత్యాల ముగ్గు	రీగల్
జేబుదొంగ	జగత్
స్వర్గం—నరకం	వంగం

హిందీ:

సలాకేం	విక్రాంత్, అల్కా, నంగీత్
దోథర్	ఆశోక్, మినర్వా
పరాస్	ప్రశాంత్
పాంగా పండిట్	కల్పన
చోరీ మేరాకామ్	శేషమహల్
వారంట్	నవ్‌రంగ్, డ్రీంలాండ్.
పాలకు	లత
అమానుష్	శామ్, రవాత్‌మహల్
సన్యాసి	రాయల్
ఉల్‌జాన్	దిల్‌షాద్ డబ్బార్
షోలే	రామకృష్ణ—70, మనోహర్.
గీత్ గాతా చల్	రామకృష్ణ—35
ఉంగ్లీ మ	
రాకాస్ రివేంజ	పెర్ల్‌లైన్
మెలోడీ	నటరాజు
డిగ్రేట్ గెట్‌పై	ప్లాజా
ది క్రేజీ బాయిస్ ఎట్ ది సూపర్ మార్కెట్	శ్రీనివాస
లిటిల్ బిగ్ మాన్	లిబర్టీ
ది కోబ్రా	లైట్‌హౌస్
కంపానెరోస్	టెవోలి

ఉదయంసినిమాలు

తెలుగు:

రాజమకుటం	కల్పన
మురళీకృష్ణ	దీపక్
సువర్ణ సుందరి	శాంతి
వదిన	సుదర్శన్—70
రాణీరత్నప్రభ	సుదర్శన్—35
మాస్టర్ కిలాడి	ప్రభాత్

హిందీ:

చేతనా	పెర్ల్‌లైన్
అనామిక	పారడైజు
విక్టోరియా 203	విక్రాంతి
అరవుండ్ ది కరల్డ్	రవాత్‌మహల్
జట్ ప్యారే కిసీసే హూనాహై	నవ్‌రంగ్
అప్‌నే దోస్త్ అప్‌నే దుష్మన్	జమ్మద్
	అజంతా
ఇంగ్లీమ	
టార్జాన్ ది ఏప్‌మాన్	లత
నాక్ ఆన్ ఉడ్	నంగీత్

మరాఠీ

చంద్రాచి వాటీ అంగ్ అంగ్‌జలి	దిల్‌షాద్

కన్నడం:

దేవర కొట్ట తంగి	బసంత్

తమిళం:

అంతరంగం	ప్రశాంత్, (10.30) శ్రీనివాస (11.45)
డాక్టర్ శివా	లిబర్టీ, నటరాజు

రాజధాని వార్తలు

మంత్రి చొక్కారావు పర్యటన

వ్యవసాయశాఖమంత్రి శ్రీ జువ్వాది చొక్కారావు 8వ తేదీ ఉదయం ఇక్కడ నుంచి విమానంలో బయలుదేరి మధ్యాహ్నం విశాఖపట్నం చేరుతారు. సాయంత్రం ఉదయం కలెక్టరులతో రబీ సంబంధంగురించి చర్చిస్తారు. మధ్యాహ్నం తిరిగి విమానంలో జయపురానికి సాయంత్రం 3 గంటలకు హైదరాబాదు చేరుతారు.

విశ్వకర్మ సంక్షేమసంస్థ

శ్రీ విరాట్ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంస్థ 20వ సమావేశం బొగ్గులకుంటలోని విశ్వకర్మ హాస్టల్‌లో 8వ తేదీ సాయంత్రం గం. 4 లకు జరుగుతుంది.

శివానుభవ గోష్ఠి

రాజేగంజ్ లాలగూడ పీఠిలోని నిరంజన స్వామి నిలయంలో ఈ ఉదయం 11 గంటలకు శివశ్రీ మాదవు బొంతప్ప ఆధ్వర్యాన శివానుభవ గోష్ఠి జరుగుతుంది.

గుజరాతీ ప్రగతి సమాజ్

శ్రీ గుజరాత్ ప్రగతి సమాజ్ గౌరవ సభ్యుల షష్టిపూర్తి ఉత్సవాలు ఈరోజు సాయంత్రం 5—30 గం. లకు సుల్తాన్ బజార్‌లోని సమాజ కార్యాలయంలో జరుగుతాయి. గవర్నరు శ్రీ నోహన్‌లాల్ సుఖాడియా ప్రధాన అతిథిగా హాజరవుతారు.

హిందీ ప్రచార్ సభ

దక్షిణ భారత హిందీ ప్రచార్ సభ (మద్రాసు) కార్యవర్గ సభ్యులను ఈ రోజు సాయంత్రం 6 గం. లకు కైరతాబాద్‌లో వున్న సభ కార్యాలయంలో సన్మానించడం జరుగుతుంది. విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు సమావేశానికి అధ్యక్షతవహిస్తారు.

చేజెర్లలో దొంగిలించబడిన విగ్రహాల ఆచూకీ

నెల్లూరు, ఫిబ్రవరి 7 : చేజెర్ల గ్రామంలో డిసెంబర్ 10 వ తేదీన శ్రీ సీలకంఠేశ్వరస్వామి ఆలయం నుంచి దొంగిలింపబడిన పంచలోహ విగ్రహాలు దొరికాయి. పడుగుపాడు స్టేషన్‌లో గొల్లెపల్లి అంకయ్య, చింతలపల్లి సుబ్రహ్మణ్యం అను వ్యక్తులవద్ద నుంచి ఈ విగ్రహాలను కొన్నారు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీజె.రాయలయ్య వశపరచుకొన్నారు. వాసలి, చిత్తూరు నివాసులైన వీరిరువురు ప్రాత నేరస్తులని తెలియవచ్చింది. ఈ విగ్రహాలు శ్రీకృష్ణదేవరాయల కాలంనాటివని అంటారు. నిందితుల నిర్దారిని మేజిస్ట్రేట్ ఉత్తర్వు ప్రకారం జ్యుడిషియల్ కస్టడీలో ఉంచారు. (స్వ. వి.

మద్రాసు రేసుల ఫలితాలు

(అశ్వ ఘోష్)

శనివారం జరిగిన మద్రాసు రేసుల ఫలితాలు :

1. థాల్‌కింగ్ విన్—రు. 18, ప్లేస్—రు. 12. 2. లైట్ ఆఫ్ ఇరాన్: ప్లేస్—రు. 14, అన్ని గుర్రాలు పరుగెత్తాయి. ఫోర్‌కాస్ట్ రు. 37.

2. రెడ్ టాటిస్ విన్—రు. 22, ప్లేస్—రు. 16.

కాంక్వెస్ట్ ప్లేస్—రు. 34.

బ్లేజింగ్ స్టార్: ప్లేస్—రు. 20.

అన్ని గుర్రాలు పరుగెత్తాయి. ఫోర్‌కాస్ట్: రు. 735.

3. సైన్ వాలీ: విన్—రు. 38. ప్లేస్: రు. 18.

పంచతంత్రం: ప్లేస్—రు. 18.

అన్ని గుర్రాలు పరుగెత్తాయి. ఫోర్‌కాస్ట్: రు. 59.

4. శిరోమణి: విన్—రు. 24. ప్లేస్—రు. 10.

రివర్ క్రూ: ప్లేస్—రు. 10.

ఎర్లైసియమ్: ప్లేస్—రు. 14.

అన్ని గుర్రాలు పరుగెత్తాయి. ఫోర్‌కాస్ : రు. 26.

5. జెస్ట్ ఆఫ్ లక్: విన్—రు. 18. ప్లేస్: రు. 16.

బంజారిస్: ప్లేస్—రు. 26.

అన్ని గుర్రాలు పరుగెత్తాయి. ఫోర్‌కాస్ట్: రు. 55.

6. సావిరీ: విన్—రు. 28. ప్లేస్—రు. 12.

రాయల్ రికార్డ్: ప్లేస్—రు. 10.

ఫెయిర్ ఏంజిలా: ప్లేస్—రు. 12.

లండన్ ట్రైడ్ పరుగెత్తలేదు. ఫోర్‌కాస్ట్: రు. 25.

7. ది ప్రెసిడెంట్: విన్—రు. 36 ప్లేస్: రు. 14. రెడ్‌ప్రిన్స్: ప్లేస్:రు. 14 ట్రూవర్డికేట్: ప్లేస్: రు. 16. అన్ని గుర్రాలు పరుగెత్తాయి. ఫోర్‌కాస్:రు. 74.

జాక్‌పాట్: రు. 6188 (162 టిక్కెట్లు). 1వ టిబుల్: రు. 136 (364 టిక్కెట్లు) 2వ టిబుల్ రు. 120 (415 టిక్కెట్లు). మొదటి తనాలా రు. 4916 (5 టిక్కెట్లు). రెండవ తనాలా: రు. 457. (61 టిక్కెట్లు), మూడవ తనాలా: రు. 113 (213 టిక్కెట్లు) డబుల్: రు. 68 (294 టిక్కెట్లు)

కలకత్తా, ఫిబ్రవరి 7 : బందిపోటు దొంగల, వాగన్ దోపిడిదారుల అన్నులను కూడా ఆదాయపు పన్ను మదింపు క్రింద తీసుకు రాగలమని ఆదాయపు పన్ను కమిషనరు శ్రీ కె. శ్రీనివాసన్ నిన్న నిక్కడ విలేఖరుల గోష్ఠిలో చెప్పారు

ప్రగతి పథంలో మన దేశం

అసమానతలు తగ్గించటానికి కృషి

ఆదాయం పన్ను మినహాయింపు పరిమితిని రు. 8,000 లకు పెంచారు. (ఇంతక్రితం ఇది రు. 6,000 ఉండేది); పన్ను చెల్లించే 7 లక్షలమందికి దీనవలన లాభం చేకూరింది. కొత్తగా పన్ను చెల్లించవలసిన వారిని కనిపెట్టారు; ఆదాయం పన్ను చెల్లించవలసిందిగా నిరుడు 1.33 లక్షల మందికి నోటీసులు పంపారు.

ఈనాడు, వ్యక్తిగతంగా పొదుపుచేసేందుకుచాల ప్రోత్సాహం లభిస్తోంది. (సాలుకు రు. 4,000 దాకా పొదుపుమొత్తాలమీద పన్ను ఉండదు) ప్రభుత్వాన్ని మోసం చేయాలనుకునే వారు శిక్షకు గురవుతారు.

దృఢ సంకల్పంతో కష్టించి పనిచేస్తే నిలబడ గలుగుతాం.

davp 75/484

జిల్లా పరిషత్ కార్యాలయం, చిత్తూరు.

No. E 5.25682/74 నోటిఫికేషన్

ఈ క్రింద షెడ్యూలులో తెలియపర్చిన ఆస్తులను చిత్తూరు జిల్లాపరిషత్ కార్యదర్శి వారిచేగాని లేక వారిప్రతినిధిచేగాని, చిత్తూరుజిల్లాపరిషత్ ఆవరణలో 17 ఫిబ్రవరి 1976వ తేది ఉ. 11 గంటలకు బహిరంగ వేలంలో విక్రయించెదరు. అమ్మకమునకు గల ఆస్తుల వివరములు, మరియు వేలంనిబంధనలకు సంబంధించిన షెడ్యూలులో ఇవ్వబడినవి.

షెడ్యూలు

1. ఆస్తులపేర్లు (పుష్కలములు): చిత్తూరు రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, చిత్తూరుగ్రామంలో 'బి.మునుస్వామినాయుడుభవనము''అని వ్యవహరించబడుతూ, ఉత్తరమున మున్సిపల్‌రోడ్డు, దక్షిణమున శ్రీ సి. దామోదరనాయుడుగారి యిల్లు, పశ్చిమమున పబ్లిక్‌పమ్ప్ గుడిపిడి, తూర్పున డివంక్ పబ్లిక్‌రోడ్డు యీ పరిహద్దులలో నెం. 460 పట్టా, డ్రైలాండ్ టౌన్‌నెం.17-2-1లో మొత్తం 4462 చ. అడుగుల ఇంచుమించు 414-63చదరపు మీటర్ల విస్తీర్ణపుస్థలము. గలిగిన జిల్లాపరిషత్ భవనము."
2. ఆస్తుల యజమాని : జిల్లాపరిషత్, చిత్తూరు,
3. ఆస్తులయొక్క అప్‌సెట్ విలువ : రు 2,59,000 (రెండు లక్షల యాభైతొమ్మిది వేల రూపాయలు) తక్కువ గాకుండ.
4. ఏ కారణము చూపకుండా ఏ పాటనుగానిలేక అన్నివేలంపాటలుగాని చిత్తూరు జిల్లా పరిషత్ చేర్మన్‌గాని లేక చిత్తూరుజిల్లాపరిషత్ చేర్మన్‌గా వ్యవహరించుటకు అధికారము గలిగినట్టి యే వ్యక్తిగాని నిరాకరించేందుకు హక్కు రిజర్వు చేసుకొనబడినది.
5. వేలం నిబంధనలు.
   (1) నిబంధనల మేరకు తగిన అధికారుల ఆమోదమునకు లోబడి అమ్మకము ఖరారు చేయబడును.
   (2) ఆసక్తిగల పాటదారులు వేలంలో పాల్గొనుటకు ముందు రూ 13000 (పదమూడువేల రూపాయలు మాత్రం) డిపాజిటు చేయవలెను.
   (3) విజయము పొందిన పాటదారులకు వారు చెల్లించిన డిపాజిట్టు మొత్తం వేలం ముగిసిన వెంటనే తిరిగి యివ్వబడును.
   (4) ఆస్తుల బదలాయింపు తేది 10-4-62 జి. ఒ. ఎం. ఎస్. నెం. 492 పి. అండ్ఎల్.పి.లోజారీకాబడిన నిబంధనలకు మరియు అమ్మకపు తేదినాటికి తరిమిలా అందుపై సవరణలకు లోబడి యుండును.
   (5) పాటదారుడు రు 3,00,000ల మేరకు తాను చెందిన తాలూకాతహసిల్దారు నుండి 1-1-1976 కు తర్వాత పొందిన మోతుబరి సర్టిఫికేటును దాఖలు చేయవలెను.
   (6) విజయము పొందిన పాటదారుడుపూర్తి అమ్మకపు ధనమును వేలం తేదినుండి మూడు రోజులలోగా చెల్లించవలెను.
   (7) అమ్మకం ఖరారైన తర్వాత ఆస్తులను పాటదారునికప్పగించబడును.
   (8) విజయము పొందిన పాటదారుడు తన స్వంత ఖర్చులపై, స్టాంపుడ్యూటిని ఫారం 1 (ఏ) అన్ షెడ్యూలు II, అపెండెంట్ టుజి. ఒ. ఎం. ఎస్. నెం. 492 పి.అండ్ ఎల్‌పి తేది 10-4-1962 ప్రకారము చెల్లించి విక్రయపత్రాలను చిత్తూరు జిల్లాపరిషత్ కార్యదర్శి వారిచే, రిజిష్టరు చేయించుకొనవలెను.
   (9) మిగతా పాటమొత్తమును మూడు రోజులలోగా పాటదారుడు చెల్లించలేకపోయినపుడు, ఆతనిబాధ్యతపై నిబంధనల మేరకు తిరిగి వేలంవేయబడును. ఆ సందర్భములో జిల్లాపరిషత్‌కు ఏదైనా నష్టము సంభవించినపుడు మొదటి పాటదారుని నుండి 1959 ఆంధ్ర పంచాయత్‌సమితులు మరియు జిల్లాపరిషత్ నిబంధనలమేరకు వసూలు నష్టమును రాబట్టుకొనబడును.
   (10) వేలమునకు సంబంధించి యింకను ఏవేని వివరములు కావలసినఎడల మరియు ఆస్తుల టైటిల్‌డీడ్స్ తనిఖీ చేసుకొనుటకు చిత్తూరు జిల్లాపరిషత్ ఆఫీసులో ఏ పనిరోజులోనైనను, పనివేళలలో తెలుసుకొనవచ్చును.
   (11) చిత్తూరుజిల్లాపరిషత్ కార్యదర్శితా సంతరిత్రి నవని భావించిన కారణములలో వేలమును రద్దుచేయుటకు అర్హత గలిగి యున్నారు.

(సం) జె. తన్నరెడ్డి,
కార్యదర్శి, జిల్లాపరిషత్, చిత్తూరు.

సిర్పూర్ కాగజ్ నగర్‌లో నేత్ర చికిత్సాశిబిరం

సిర్పూర్ కాగజ్‌నగర్, ఫిబ్రవరి 6: కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. కేశవరావు 4వ తేదీన ఇక్కడ మూడు దినాల నేత్ర చికిత్సాశిబిరానికి ప్రారంభోత్సవం జరిపారు. సిర్పూర్ కాగజ్‌నగర్ లోయర్ పేపర్ మిల్ దీనిని ఏర్పాటు చేసింది. హైదరాబాదులోని సరోజినీదేవి నేత్ర వైద్యశాల దీనిని నిర్వహించింది. డాక్టర్ పి. శివారెడ్డి దీనికి సారథ్యం వహించారు.

ఈ ప్రారంభోత్సవానికి పూర్వపు లోటస్ ఆడిటోరియం అధ్యక్షుడు శ్రీ జి. ఎం. ఘంటా అధ్యక్షత వహించారు. లోటస్ అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎ. నాథుని స్వాగత వచనాలు పలికారు.

డాక్టర్ శివారెడ్డి ప్రసంగిస్తూ, నాటి వైద్యుల వద్దకు వెళి కళ్ళు పాడు చేసుకోవద్దని ప్రజలకు కోరారు.

మంత్రి శ్రీ కేశవులు ప్రారంభోత్సవం జరుపుతూ, డాక్టర్ శివారెడ్డి, ఆయన బృందం కోడ్డు మార్గాలుగాని, రైలుమార్గాలుగాని లేని మారుమూల ప్రాంతాలకు వెళ్లి అచటి ప్రజల సౌకర్యార్థం ఇటువంటి ప్రశిక్షణలు ఏర్పాటు చేయవలసి కోరారు. సిర్పూర్ కాగజ్‌నగర్‌లో ఒక ఆస్పత్రి ప్రారంభింపబడేట్లు తాను చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి శ్రీ నిల్లర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. సి. మిశ్రా హాజరైనారు.

కమ్యూనిటీ సర్వీసు డైరెక్టరు రొటేరియన్ టి. వి. తివారి వందన సమర్పణ చేశారు.

ఆరేండ్లబాలిక హత్య: కాలిపట్టాలు అపహరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 7: కర్నూలు జిల్లా చాముకాలుపి సమీపాన మొన్న ఒక ఆరేండ్ల బాలిక వెంకటలక్ష్మమ్మ శవం కనుపించింది. కాలి పట్టాగొలుసులు రు.80 విలువగలిగి మాయమయాయి. ఆ క్రితం రోజునుంచి ఈ బాలిక కనుపించడం లేదని తెలిసింది.

మునుపల్లెవద్ద దోపిడి

నిజామాబాదు జిల్లా మునుపల్లెలోబస్సు స్టాండు సమీపాన మొన్న సాయంత్రం మహమద్ మవులానా మరో ఇద్దరిపై ఆరుగురు దుండగులు అత్యాచారం జరిపి బంగారు, వెండి నగలు, చేతిగడియారం, రోక్కం, అంతా సుమారు రు. 850 విలువ గలవి దోచుకుపోయారు. వారు ఆసమయంలో ఉర్దూలో మాట్లాడారు. వారు ధరించిన దుస్తులు చూడగా లంబాడీ తెగవారని అనుమానించబడుతున్నది.

ఆంధ్రప్రదేశ్ విద్యార్థినుల సభ బహుమతి ప్రదానోత్సవ దృశ్యాలు (1) గవర్నరు సుఖాడియా ఒక అంధ బాలికకు బహుమతినిచ్చారు. మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి చిత్రంలో వున్నారు. (2) శ్రీ ఎన్ టి. రామారావు నవనీర్‌ను ఆవిష్కరించారు. (3) బహుమతులు పొందిన కొందరు యువతులు.

హరిజన మహాసభల నిర్వహణకు సంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 7 : రాష్ట్రస్థాయిలో మార్చి 3వ వారంలో జరుగనున్న హరిజన మహాసభల నిర్వహణకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు గౌరవ అధ్యక్షులుగా ఒక సంఘం ఏర్పాటు చేయబడినట్లు సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి తెలియజేశారు.

ఈ సంఘానికి శ్రీ శ్రీరామమూర్తి కార్యనిర్వాహక అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

ఈ సభలు నిజాం కళాశాల ఆవరణలో జరుగుతాయని, సమావేశ స్థలానికి సంజీవయ్య నగర్ అనిపేరు పెట్టనున్నామని ఆయన చెప్పారు.

ఈ సభలకు అఖిల భారత నాయకులను ఆహ్వానిస్తున్నామని, హరిజనాభ్యుదయానికి పాటుపడిన పెద్దలను కవులను పిలిచి సభలో సన్మానిస్తామని మంత్రి తెలిపారు. హరిజనుల స్థితిగతులను మెరుగుపరచేందుకు దోహదం చేసే ఒక సదర్శనను, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఈ సందర్భంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుంచి సమావేశానికి 1000 మంది ప్రతినిధులు హాజరవుతారనికూడా చెప్పారు. ఇప్పుడు నియమించిన సంఘం కాక వివిధ కార్యక్రమాల నిర్వాహణకు గాను ఉప సంఘాలు కూడా ఏర్పాటు చేయబడతాయని ఆయన తెలిపారు.

సంఘం వివరాలు :—

ఉపాధ్యక్షులు : సహకారశాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు, కేంద్ర ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి, పార్లమెంట్ సభ్యుడు శ్రీ కోట పున్నయ్య, ఉద్యోగ కల్పన, సాంఘిక సంక్షేమ విభాగం కార్యదర్శి శ్రీ దిల్‌సుక్‌రాం. కార్యదర్శులు శ్రీయుతులు శ్రీ సి. దాస్ ఎం. ఎల్. ఎ.) ఎస్. ఆర్. శ్యాంరావు (మాజీ మంత్రి), కె. లింగయ్య (ఎం. ఎల్. ఏ.), ఎన్. వెంకటరావు. (ఎం. ఎల్. ఏ.) ప్రధాన కార్యదర్శి శ్రీ కె. మాధవరావు (హరిజన సంక్షేమశాఖ డైరెక్టర్).

36 మంది సభ్యులతో కార్యవర్గం కూడా ఏర్పాటు చేయబడింది. ఇందులో మంత్రులు శ్రీయుతులు పిడతల రంగారెడ్డి, రాజమల్లు, పి. నరసారెడ్డి, అంజయ్య, చొక్కారావు, మండలి వెంకట కృష్ణారావు, దామోదర మునుస్వామి, డా. దేవానందరావు, మహేంద్రనాథ్, శ్రీమతి లక్ష్మీదేవి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శాసనసభ్యులు, శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ, ప్రభృతులు వుంటారు.

రాష్ట్రంలో మైకా విడిభాగాల ఉత్పత్తికి పారిశ్రామికవాడ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: ఆంధ్రప్రదేశ్‌లో ఎల్క్ట్రానిక్స్ పరిశ్రమలకు అవసరమైన మైకాలో తయారయ్యే భాగాలు తయారు చేసే పారిశ్రామికవాడను ఎల్క్ట్రానిక్స్ వాణిజ్య సంకేతాభివృద్ధి సంస్థ నెలకొల్పే ఏర్పాటు కనిపిస్తున్నాయి. ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎం. జి. కె. మేనన్ ఈ విషయాన్ని ఒక పత్రికా సమావేశంలో తెలియచేశారు.

దీని సాధ్యాసాధ్యాల నివేదిక ఏడాదిలోగా తయారు కాగలదని శ్రీ ఆర్. ఎం. సియార్ అన్నారు. ఆ నివేదిక పరిశీలన అంతరం దీనిని గురించి నిర్ణయం చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఎల్క్ట్రానిక్స్ రంగంలో వస్తున్న ఆధునాతన సాంకేతిక నిజ్ఞానాన్ని విదేశాలనుంచి ఈ సంస్థ సాంకేతిక విభాగం సేకరిస్తుందని, దేశావసరాలకేగాక, ఎల్క్ట్రానిక్స్ పరికరాలను విదేశాలకు ఎగుమతి చేసేందుకు కూడా ఇది అవసరమని శ్రీ మేనన్ తెలియచేశారు. దేశంలో ఇంతవరకు ఉత్పత్తి ప్రారంభంకాని కొత్త పరికరాలను గుర్తించి, అభివృద్ధి చేసేందుకు ఈ సంస్థ క్రింద పరిశోధనాభివృద్ధి విభాగం ఒకటి పని చేస్తుందని వివరించారు. ఈ విభాగం సమాయంతో త్వరలోనే ఎగుమతికి వీలైన పరికరాల ఉత్పత్తి పథకాలు చేపట్టడం జరుగుతుందని, విదేశాలలో కూడా కొన్ని కర్మాగారాలు నెలకొల్పే అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు.

బకటిన్నర సంవత్సరాల క్రితం ఏర్పాటైన ఈ సంస్థ ఈ ఏడాది 7.43 లక్షల రూపాయల లాభం సంపాదించిందని శ్రీమేనన్ చెప్పారు. ఇందులోని సిబ్బంది చెల్లించాల్సి ఉంది. 90 వేల రూపాయలు దీని పెండ్ల క్రింద ప్రకటించిందన్నారు. 5 వ ప్రణాళికాంతానికి రు. 50 కోట్ల మేరకు ఏటా ఎగుమతి దిగుమతి వాణిజ్యం జరగాలని పథకం చేసినట్లు తెలియచేశారు.

వేంద్ర గ్రామంలో కాగితం ఫాక్టరీ

హైదరాబాద్, ఫిబ్రవరి 7: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ నెల 19వ తేదీన భీమవరం సమీపంలో వేంద్ర గ్రామంలో రూ. 4 కోట్ల 8 లక్షల వ్యయంతో నిర్మింపనున్న డెల్టా పేపర్ మిల్స్‌కు శంకు స్థాపనచేస్తారు. ఈ కర్మాగారంలో రోజుకు 30 టన్నుల కాగితం ఉత్పత్తి చెయ్యడానికి వీలవుతుంది.

ఈ నూతన కార్మాగారంలో వ్యర్థంగా పారవేసే గడ్డి గాదం, వెత్తచెదారం అంతా ముడిసరుకుగా ఉపయోగించి కాగితం తయారు చేస్తారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఈ ప్రాజెక్టును నిర్వహిస్తుంది. శాసన సభ్యులు శ్రీ బి. హెచ్. విజయకుమార్ రాజు నాయకత్వాన ప్రముఖ వ్యవసాయదారులు ఈ ఫాక్టరీ స్థాపనకు పూనుకొన్నారు. 1976 డిసెంబరు నుంచి ఈ మిల్లులో పని ప్రారంభం అవుతుంది.

కేంద్రమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రాక

హైదరాబాదు, ఫిబ్రవరి 7: దేశీయాంగ శాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 9వ తేదీ రాత్రి ఢిల్లీనుంచి ఇక్కడికి వస్తారు. 10వ తేదీ గుంటూరు వెడతారు. 11 నరసరావుపేట సందర్శిస్తారు. ఆ రాత్రికి తిరిగి గుంటూరుపోదురు విజయవాడ వస్తారు. మర్నాడు ఉదయం ఇక్కడికి వచ్చి విమానంలో ఢిల్లీ వెళ్ళిపోతారు.

మాజీసంస్థానాధీశుల ఇళ్ళల్లో ట్రాన్స్‌మిటర్లు: కోర్టులో కేసు

భోపాల్, ఫిబ్రవరి 7: క్రిందిరోజు గ్వాలియరు, దేవాస్‌లో మాజీ సంస్థానాధీశుల కుటుంబ సభ్యుల వద్ద రెండు వైర్లెస్ ట్రాన్స్‌మిటర్‌సెట్లు దొరికాయి. అందుకు సంబంధించిన వ్యక్తులపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం కోర్టు కేసునకు నడవాడుతోంది.

ఇంతవరకు జరిపిన దర్యాప్తును బట్టి రాష్ట్రంలోని ప్రతీప శక్తులు విదేశాలలో కుమ్మక్కు అయినట్లుకాని కుట్రపన్నినట్లు కాని బజబజ కాలేదని మధ్యప్రదేశ్ విధాన సభలో తెల్పబడింది.

రాష్ట్ర సమాచార,శాఖ సహాయమంత్రి శ్రీ ఎన్. పి. శుక్లా ఈ అంశంపై లేవనీయబడిన వాయిదా తీర్మానానికి జవాబుగా ఒక ప్రకటనచేస్తూ ఈ ట్రాన్స్‌మిటర్లలో ఒకటి దేవాస్ పెద్ద మహారాజుకు చెందినదని ఇది 1950లో తయారు చేయబడిందని, దీనిలో ఇదువందల మైళ్ళ దూరం వరకు వినబడుతుందని చెప్పారు. రెండవది గ్వాలియర్‌లోని జైవిలాస్ పాలెస్‌లో దొరికింది. దీనిలో ఐదుకిలో వాటర్ల నుండి పది కిలోవాటర్ల దూరం వరకు వినబడుతుంది.

వాయిదా తీర్మానాన్ని శ్రీ సూర్యోదయ్ పి. పి. ఐ.) ప్రతిపాదించారు. ఈ ట్రాన్స్‌మిటర్లు కనబడటంలో ప్రజలలో కుట్రలు రేగిందని అయన ఆరోపించారు. కాని అటువంటి దేమీలేదని మంత్రి హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. పి. శుక్లా జోక్యం కలిగించుకుని ప్రభుత్వం రాష్ట్రంలో ఎటువంటి దేశ వ్యతిరేక కార్యకలాపాలను జరుగనివ్వదని హామీ ఇచ్చారు.

శ్రీ దాజీ ప్రతిపాదించిన మరో వాయిదా తీర్మానానికి సమాధానం మంత్రి మరో ప్రకటన చేస్తూ నిషిద్ధ సంస్థలు రెండిటి వ్యతిరేక కార్యకలాపాలను అణచడానికి ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

పత్రికా రచయితల వేతన సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 : పత్రికా రచయితల వేతన సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ డి. జి. పాలేకర్ దీనికి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

ఈ వేతనసంఘంలో ఇండిపెండెంటు సభ్యులుగా పార్లమెంటు సభ్యుడు శ్రీ బి.సి. భగవతి, ప్రభుత్వ మాజీ కార్యదర్శి శ్రీ ఎల్. సి. దత్తా నియమించబడ్డారు.

పత్రికా రచయితల ప్రతినిధులుగా శ్రీ ఎస్. ఎ. కార్వే, శ్రీ టి. ఆర్. రామస్వామి వ్యవహరిస్తారు. వీరిద్దరూ భారత పత్రికా రచయితల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు.

నెస్లీస్ ఇండియా అస్సోసియేట్ జనరల్ మేనేజరు డా. కె.ఎస్. తానేజా, శ్రీ నరేంద్ర తివాడే (సయూరునియా) నియమితులైనారు.

పత్రికా రచయితల సంఘాలసభ్యత్వాన్ని పరిశీలించి న్యాయమూర్తి శ్రీ ఎ. కె. పెరుమాల్ సంఘం ఇచ్చిన నివేదికలుబట్టి జాతీయ పత్రికా రచయితల సంఘాన్ని భారత పత్రికా రచయితల సంఘాన్నా లో ఎక్కువ మంది పత్రికారచయితలు సభ్యులుగా ఉన్నట్లు తేలింది.

రాష్ట్రంలో చాస్ నలాలో ఇప్పటికి 53 శవాలు లభ్యం

రన్‌బాద్, ఫిబ్రవరి 7: చాస్‌నలా గనులలో నీరు తోడేసి మరో మూడు శవాలు ఇవి తీయటంతో ఇప్పటికి లభించిన శవాల సంఖ్య 53కు పెరిగింది.

ఈ మూడు శవాలూ గుర్తుపట్టబడనివి ఎటువలేనంగా కుళ్ళిపోయి రూపు మారిపోయాయి. టోపీ దీపాల సంబర్లు ఆధారంగా ఇవి జలేన్‌సింగ్, మహమ్మద్ రఫీ శవాలని గుర్తించ బడ్డాయి.

మొదటి అంతస్తులో నీటిని తోడివేసిన అనంతరం ప్రస్తుతం గనిలోని రెండవ అంచులోని నీటిని నిమిషానికి 4500గాలన్లు చొప్పున తోడు తున్నారు. ఆదివారం నాటికి రెండవ అంచు నేలమట్టాన్ని పొందగలుగుతుంది. ఇక్కడే 309 శవాలున్నవి మొదటి అంచులో మరో 13 శవాలు దొరకవలసి వుంది. వాటికోసం యింకా వెలుకుతున్నారు.

సంక్షేమ పథకాలు

ప్రమాదంలో చిక్కుకొన్నకార్మికులకుటుంబాలకు రావలసిన సొమ్ము యావత్తునూ (ప్రావిడెంటు ఫండు, గ్రాట్యుటీ, నష్టపరిహారాలలో సహా) ఒక జాతీయబ్యాంకులో సదేళ్ళపాటు ఫిక్సెడ్ డిపాజిట్ రూపంలో అట్టే పెడతారు. బాధిత కుటుంబాన్నింటికీ దీర్ఘకాలంపాటు క్రమం తప్పకుండా ఆదాయం లభించడానికి వీలుగా ఈ చర్య తీసుకొన్నారు.

ఈ ప్రమాదంలో భర్తలను కోల్పోయిన స్త్రీలు పునర్వివాహం చేసుకొన్నప్పటికీ వారికి కుటుంబ పింఛను, నెలభత్యం లభించేయ్యాలని తలపెట్టారు. నెలభత్యాన్ని రూ. 25 నుంచి రూ. 75 వరకు పెంచవచ్చునని అనుకొంటున్నారు. ఈ ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుని భార్యకు ఉద్యోగం ఇవ్వడం జరిగితే, నెలభత్యంగా ఇచ్చే రూ. 75లు కార్మికుని తల్లిదండ్రులు లభిస్తుంది.

ఈ ప్రమాదంలో చిక్కుకొన్న కార్మికుల పిల్లలకు నెలనెలా ఇచ్చే స్కాలర్‌షిప్పు మొత్తాన్ని (రూ. 15) విద్యాస్థాయినిబట్టి రూ. 20 నుంచి 75 దాకా పెంచాలని కూడా తలపెట్టారు.

విద్యుదాఘాతతో కార్మికుని మృతి

కాకినాడ, ఫిబ్రవరి 7: సామర్లకోటలో తుప్పు పట్టిన కరెంట్ స్తంభము మీద పడిన కారణంగా ఒక వ్యవసాయ కార్మికుడు మరణించాడు.

కార్మికుడు ఒక కుంటలో స్నానం చేస్తుండగా, దగ్గరలోని కరెంట్ స్తంభము మీద పడింది.

భారత్ సేవక్ సమాజ్ సేవా కార్యక్రమం

అనంతపురం, ఫిబ్రవరి 6 : భారత్ సేవక్ సమాజ్ కూడేరు శాఖ, జిల్లా భారత్ సేవక్ సమాజ్ చైర్మన్ శ్రీ జి. ఎస్. రాము ప్రారంభించారు. ఈ సమాజ్ సేవా కార్యక్రమమును నివరించి త్వరలో నక్కలదొడ్డి చెరువులో చేయ ప్రాజెక్టు 4000 వ్యయములో చేయబడునన్నారని అయన చెప్పారు. శ్రీ అక్కులరెడ్డి, శ్రీ ఎస్. రామరావు కార్యక్రమ క్రమపద్ధతిని గురించి ప్రసంగించారు. కూడేరు సమితి శాఖ చైర్మన్ ఇ. విజయకుమార్ స్వాగతం పలికారు. శ్రీ పిర్యాద వందనసమర్పణచేశారు. (స్వ. వి.)

గ్రామాలలో అవసర వస్తువుల అమ్మకం

అనంతపురం, ఫిబ్రవరి 7 : ఈ జిల్లాలో యిటీవల 63 కాక ధాన్యపు డిపోలను గ్రామాలలో అవసర వస్తువుల అమ్మకాలు ఏర్పాటు చేసేవారు. గ్రామీణులకు కంట్రోలు ధరకు గుడ్డలు, చక్కెర, గోధుమలు, సాబ్బు, బియ్యము, పసుపు వేరు ధరల పట్టీలను నేయించి, ప్రతి కుటుంబమునకు, అందుబాటులో అమ్మబడుట్లు, సాధ్యమైనంత వరకూ సహకార సంస్థల ద్వారా ఈ కార్యము నిర్వహించునట్లు జిల్లాకలెక్టరు ఏర్పాటు చేయించినారు. (స్వ. వి.)

హైదరాబాద్: ఫిబ్రవరి 7: విద్యుత్ శాఖామంత్రి శ్రీ జి. రాజారాం, ఫిబ్రవరి 10వ తేదీ గిరిజనులు, ఆదివాసులు రాష్ట్రబంద్ ...లకు పిలుపు నిచ్చారు. ఆదివారం రాత్రి రాయితీకి తిరిగి వస్తారు.

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమును తెలుగులో నేర్పుకొనండి. వివరములకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ (సెకండ్ ఫ్లోర్) 3/186, ఫ్లవుల్ రోడ్, మద్రాసు — 600002

టపారియా
హాండ్ టూల్స్
నాణ్యతలో రకములలో సాటిలేనివి
స్టాకిస్టు: పో: 74127
అసోసియేటెడ్ ఇంజినీర్స్,
మిషనరీ మర్చంట్సు,
కాన్వెంటు వీధి, విజయవాడ—1.

బారైట్స్ లంప్స్
92% BaSo.4
4.2 విశిష్ట గురుత్వము కలిగియుండవలెను.
ఎగుమతులకుగాను భారీ పరిమాణములో కావలెను.
.....సంప్రదించండి.....
పి. ఒ. బాక్సు నెం. 1088,
అహమదాబాద్-2,
లేదా
శ్రీ పి. త్యాగరాజన్,
ఫోన్ నెం. 23010—మద్రాసు.

విజయవాడ మునిసిపాలిటీ

Rc. E7-41343/75 dt. 4-2-19.6

టెండరు నోటీసు

ఈ క్రింద తెలియపరచిన పనులకు నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరువారికి 20-2-1976 సా. 3 గంటలలోగా అందునట్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదే రోజు సా. 3-30 గంటలకు మునిసిపల్ ఆఫీసులో కమిషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు వారిచే తెరువబడును. ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనను అంగీకరించుటకు లేక నిరాకరించుటకుని క్రొత్తలుకు సంపూర్ణ హక్కుగలదు. టెండరు ఫారములను 19-2-1976 సా. 3 గంటల వరకు ప్రతి అయిదుమంది కెదురుగా తెలిపిన ఖరీదును మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి పొందవచ్చును. కంట్రాక్టుదారుమెంట్లను మునిసిపల్ ఇంజనీరువారి ఆఫీసులో ఏ పని రోజులోనైనను ఆఫీసువేళలలో చూసు కొనవచ్చును.

పనిపేరు:	విద్యుత్‌పరికరములు సరఫరా చేసి డెలివరి యిచ్చుట.
అంచనా మొత్తం:	రు.10150
టెండరు డిపాజిటు:	రు. 254
తదుపరి డిపాజిటు:	రు. 254
టెండరు ఫారం ఖరీదు	రు. 10

(సం) జి. వి. రావు.
కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్,
విజయవాడ, తేది 4.2.1976.

ముగింపు! ముగింపు! ముగింపు!

మహిళా లోకం అంటే ఏమిటో? మహిళా లోకం అంటే అదా! అదికాదండి! ఈ సంవత్సరము నూతన మహిళా సంవత్సరం అంటున్నారు. అంటే ఎక్కడో లేదండి. అది ఇక్కడే ప్రిన్స్ షోరూమ్ లోనే! ఎందుకో తెలుసా! చీరలసెక్షన్ ముగింపు సందర్భంలో 10% నుంచి 40% వరకు తగ్గించి ఇచ్చే అవకాశం కల్పించారు. ఏమిటా ఆ లక్ష్యం! త్వరపడండి సరుకువున్నంతవరకే అబ్బ! ఈ అవకాశం పోతే మళ్ళీ రాదండి. వచ్చి మీ సొమ్మునిఆదా చేసుకోండి.

మరియు:
ప్రిన్స్ షోరూమ్ ఫోను: 77901 బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2.

సంతోష్ సాధీ
పేబ్యాండ్ల ట్రాన్సిస్టర్


అనుమతి పొందిన డీలర్లు :
★ కర్నూలు : రామకృష్ణ రేడియో & ఎలక్ట్రికల్స్
★ కోడుర్లు : టాప్ రేడియో హౌస్

కల్తీ! జైకిసాన్ సంపూర్ణ
19:19:19 ఎన్ పి కె
మీ భూములకు, పంటలకు అనువైన అత్యంత శక్తివంతమైన ఎరువు.
JAI KISAN SAMPURNA 19:19:19 N P K
ఇపుడు జువారి కంపెనీవారు అత్యంత శక్తివంతమైన 1:1:1 పాళ్ళలో నుండు ఎన్.పి.కె. కాంప్లెక్స్ ఎరువైన సంపూర్ణ 19-19-19 మీకు ఇస్తున్నారు.
● ఇది నీటిలో పూర్తిగా కరుగును. అన్ని పంటలకు అన్ని భూములకు సమర్థవంతమైనది—ముఖ్యంగా ఎక్కడైనా, ఎప్పుడైనా పొటాషు పంటలకు సిఫార్సు చేయబడినప్పుడు మరియు దుములో వేరుతొలుచు అనునైనది.
● దీనిలోని పోషక పదార్థములు—19% నత్రజని, 19% భాస్వరాన్లము, 19% పొటాషు—ఇవన్నీ ఆరోగ్యమైన పంటను, అధిక దిగుబడిని, మంచి నాణ్యతగల గింజలను ఇచ్చుటకు తోడ్పడును.
● సమానమగు ఒకే రకమైన గుళికల వలన పోషక పదార్థములను పొలం అంతటా సమంగా వేయుటకు వీలౌతుంది.
● గుర్తుంచుకొండి! జైకిసాన్ గుర్తుగల లేబిళ్ళ పసుపు రంగు షాపుల్లో జైకిసాన్ ఎరువు దొరుకుతుంది.
ఎక్కడ ఎక్కువ నత్రజని, భాస్వరము కావలెనో, అక్కడ మేము సిఫార్సు చేసేది...జైకిసాన్ యూరంఫాస్ 28-28-0 ఎన్.పి.కె.
జువారి డీలర్
నాణ్యమైన పంటలను... అధిక దిగుబడులను!
జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు: కర్నూల్, సికింద్రాబాద్, పంజిం, బెంగుళూరు, హుబ్లి, నాగ్‌పూర్, పూనా.
లింటాస్-ZUA.39-145 TL (RR)

హైదరాబాద్ రోజీ హైస్కూలు బాలికలు గత ఆదివారం ప్రదర్శించిన 'నెమలి', 'గోపిక' విన్యాసాలు.

భారత్-హంగరీల మధ్య ఆర్థిక వాణిజ్య సహకార విస్తరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: భారత్—హంగరీల మధ్య ఆర్థిక, వాణిజ్య సహకారాన్ని విస్తరించే ఒప్పందం ప్రిఫిలీలో బుడాపెస్టులో జరుగుతున్న ఇండో—హంగరీ సమిష్టి సంఘ సమావేశంలో భారత కాగలదు. ఇదిమంత్రుల స్థాయి సంఘం.

ఉభయ దేశాల విదేశాంగమంత్రులు రెండు దినములుగా సమావేశమై 4వ్యర్థ గంటలపాటు చెక్కు విషయాంపీద సమగ్ర చర్చలు జరిపిన అనంతరం ఈవిధమైన ఒప్పందం ఒకటి వారు సాధించారు.

ఉభయ దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాల కార్యక్రమం భారత దేశానికి రావున్నది ఇంతకుముందు రూపొందించిన కార్యక్రమం 1975 లో ముగిసింది. కొత్త కార్యక్రమం రూపొందించే చర్చలు ఇంతకుముందే ప్రారంభమైనాయి.

ఉభయ దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలు పెరగడంపీద ఈ దేశాల విదేశాంగ మంత్రులు శ్రీ వై.బి.చవాన్, శ్రీ ఫ్రిగాస్‌పుజా సంతృప్తి వెల్లడించారు.

రాజకీయరంగంలో వియత్నాం, సింగపూర్‌లలో తమ పర్యటనానుభవాలను శ్రీపుజా శ్రీ చవాన్‌కు వివరించారు. ఆయన ఈ దేశాలను సందర్శించి ఇక్కడికి వచ్చారు. వియత్నాంలో ఇటీవల కనిపిస్తున్న నిర్మాణాత్మక మార్పులను వీరు గుర్తించారు. యోపాలో హెల్సింకే సమావేశానంతర పరిస్థితులను శ్రీ పుజా వివరించారు. సంక్షోభావాన్ని నివారించి, ఉద్రిక్తతలు తగ్గించే ఒప్పందం ఒక్క యోపాకే పరిమితంకాకుండా ఆసియా, ఆఫ్రికా, ప్రపంచంలోని తదితర ప్రాంతాలకు కూడా విస్తృతం కాగలదన్న ఆశాభావాన్ని శ్రీ చవాన్ వెల్లడించారు.

ఈ ప్రాంతంలోని పరిస్థితులను, ఈ ప్రాంతపు పొరుగు దేశాలతో తమ సంబంధాలు మెరుగుపరచుకునేందుకు భారత్ అనుసరిస్తున్న విధానాన్ని శ్రీ చవాన్ శ్రీ పుజాకు వివరించి చెప్పారు. అంతర్జాతీయ ఆర్థిక సహకారం గురించి కూడా ఇరువురు మంత్రులూ చర్చించారు. ఇలాంటి సహకారం పరస్పరమాన దేశాలు, సమస్యలు దేశాల మధ్య అభివృద్ధి రావలసిన అవసరాన్ని వారిరువురూ నొక్కి చెప్పారు.

శ్రీ పుజా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని ఇంతకుముందు కలిశారు. అమెరో జరిపిన చర్చలు "ప్రయోజనాత్మకము, నిర్మాణాత్మకమైనవి" అని ఆయన అన్నారు. చవాన్ హంగరీ దర్శించమని ఆయన ఆహ్వానించారు. శ్రీ చవాన్ దానికి అంగీకరించారు. తేదీలు తర్వాత నిర్ణయిస్తారు.

కాకినాడ మునిసిపాలిటీ

సేలు నోటిఫికేషను

24-2-1976వ తేది మంగళవారం ఉదయము 11గంటలకు కాకినాడ మునిసిపల్ ఆఫీసులోకాకినాడ మునిసిపాల్టీలోనిమార్కెట్లు కనేళాలు, ఫెర్రి, మామిడితెల్లు, పచ్చగడ్డి వగైరాలు 1976–1977 సంవత్సరమునకు వేలములద్వారాలేసుకొనుటకుగాను మరియు పంపకాయము అనుభవించు హక్కు కలిగినవారు వారిలేగాని లేక వారి అనుమతిపొందిన మరియే మునిసిపల్ ఉద్యోగినేగానిబహిరంగముగావేలము వేయబడును. సదరు వేంపాటకు సంబంధించిన షరతులు వర్కైర్లు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును. కేవలం తన చిరునామా గల రు 0–40 పైసలు బిళ్లీలు గల పోస్టులు స్టాంపులున్నట్లు అంటించిన కవరు పంపినట్లో సేలు నోటిఫికేషను పంపబడును

(సం.) యు.యస్.వరప్రసాదరావు
కమీషనరు & స్పెషల్ ఆఫీసరు
కాకినాడ, తేది 3–2–76

మిషనరీ

అన్ని రకములైన మరియు సైజులలో వర్క్‌షాపు, ప్రింటింగ్ ప్రెస్, సోడాలల్లు యంత్రములు లభించును. వెంటనే సరఫరా ఇవ్వబడును. వాయిదాల కోసుగోలు పద్ధతి కూడ గలదు. MODI, 28/E, Post Office Street, Madras-1

కొత్త నటులు కావలెను

మా నిర్మాణము జరుగుచున్న తెలుగు చిత్రములో యింకా కొన్ని పాత్రలు నటించుటకు ఉత్సాహంగలవారై 19–27 సంవత్సరముల మధ్య వయస్సు గల యువకులకు అవకాశము యివ్వబడును. పై అర్హతలు గలిగి మా చిత్రములో నటించగలవారు,తమ ఫోటోలతో 0.45పైసలస్టాంపులతోఅంటించినవెంటనే క్రింది అడ్రసుకు పంపవలెను. స్వయంగా ఏ విధమైన సంప్రదింపులు జరుపుటకువీలుకాదు.

SREE PICTURES,
DurgaAgraharam,Vijayawada2

ఆరుగురు కారు దొంగల అరెస్టు

బొంబాయి, ఫిబ్రవరి 7: కారు దొంగలని పోలీసులు చెబుతున్న ఆరుగురు యువకులను అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు ఫిబ్రవరి 11 వరకు పోలీసు నిర్బంధంలో ఉంచుతూ రిమాండు ఉత్తరువు చేశారు.

ఈ యువకుల వద్దనుండి కారు రేడియోలు, రాసెట్లు, స్టెప్నీలు, లగేజి కారు సామానులు స్వాధీనం చేసుకోబడినట్లు, అసిస్టెంటు పోలీసు కమీషనరు (క్రైంబ్రాంచి) శ్రీ జాల్ కంట్రాక్టరు తెల్పారు.

బొంబాయి మధ్య ప్రాంతంలోను, క్రిక్కిరిసి ఉన్న ఇతర ప్రాంతాలలోను పార్కు చేసి ఉంచబడిన కార్లలోని విడి భాగాలను ఎత్తివేసిన టాక్సు చేసుకునేవి అక్కడ కారుభాగాలను విప్పి వాటిని దొంగిలించి పారిపోయేవారు.

వారు గొర్రెలు, మేకలను కూడ దొంగిలించి వాటిని కసాయివారికి అమ్మేవారట్టు.

ఈ యువకులు వ్యాపారం చేస్తున్నగౌరవనీయ కుటుంబాలకు చెందిన వారని పోలీసులు చెప్పారు.

ఆర్థిక కార్యక్రమం అంశాల పై ప్రొబేషన్లో ఉండే అధికారులతో క్షుణ్ణంగా చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: ప్రధానమంత్రి 20 సూత్రాల కార్యక్రమం తాలూకు ఆర్థిక అంశాలను, వాటి అమలులో నిర్వహించాల్సిన పాత్రను గురించి అఖిలభారత స్థాయి సర్వీసులకు చెందిన ప్రొబేషనర్లతో క్షుణ్ణంగా చర్చించాలని లోక్‌సభ అంచనాల సంఘం తన 89వ నివేదికలో సిఫార్సు చేసింది.

"చర్చలు సాగించేటప్పుడు ఈ కార్యక్రమం అంశాలలో ఏటి గురించి అయినా సందేహాలు ప్రొబేషనర్లకు కలిగితే వాటిని పరిష్కరించాలి. పర్యావరణము, సమర్థవంతంగాను, అవులు జరగడానికి సూచనలు చేయవలసిందిగా వారికి ప్రోత్సాహం ఇవ్వాలి."

"ప్రొబేషనర్లకు శిక్షణ నిచ్చేటప్పుడు ఈ కార్యక్రమాన్ని దృష్టిలో పెంచుకోవాలి. అప్పుడే వారికి ఇబ్బందులు, చిక్కులు తెలిసివస్తాయి. పరిష్కారాలు చెప్పడానికి తగు అవకాశాలు లభిస్తాయి. వారు ఈ విషయమై తమ అనుభవాలను రికార్డు చేసివుంచుకుని, తమ పత్రాలను పంపేందుకోసం పరిపాలనా విషయాల జాబితాను అకాడమీకి సమర్పించారు. అకాడమీ అఖిల భారతస్థాయి ఉద్యోగులకు శిక్షణ నిస్తున్నది"

"ప్రొబేషనర్లకు గ్రామీణ జీవనానికి సంబంధించిన యదార్థ పరిస్థితులుబోధించడానికి ఇటీవల జరుగుతున్న ప్రయత్నాలు గమనించ దగినవి. తరచు వారు గ్రామీణ ప్రాంతాలను సందర్శించి వీలయినంతవరకున్నకాలం అక్కడ గడిపేట్లు చూడాలి.స్వయంగా అనుభవాలు పొందాలి. సామాజిక ఆర్థిక స్థితిగతుల వివరాలు తెలుసుకోగలగాలి" అని ఈ నివేదికలో వివరించింది.

ఏరాసి నారాయణరెడ్డి మృతి

కోవెలకుంట్ల, ఫిబ్రవరి 6: రాష్ట్ర హోజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. సి. సుబ్బారెడ్డి అల్లుడు కోవెలకుంట్ల పంచాయతి సమితి సహజీ అధ్యక్షుడు అయిన శ్రీ ఏరాసి నారాయణరెడ్డి 3 వ సర్గస్థులైనారు. వారి మృతికి సంతాపసూచకముగా కోవెలకుంట్ల ప్రభుత్వజూనియర్ కళాశాల, స్థానిక ఉన్నత పాఠశాలలు సెలవు ప్రకటించారు.

పై గ్రామమైన ఆకుమళ్లలో కూడా వారి మృతికి సంతాపసూచకముగా పరిషత్ బాలికల పాఠశాల, స్థానిక ఎలిమెంటరీ స్కూలు సెలవు దినముగా ప్రకటించారు.

గని ప్రమాదంలో కార్మికుని మృతి

అనకాపల్లి, ఫిబ్రవరి 7: ఇటుకి సుమారు పదహారు కిలోమీటర్ల దూరంలో ఉన్న పట్టమహ్మ బొగ్గు గనిలో బోడింపబడని ఒక సెట్టు ఖాళీ బొగ్గు తొట్టెలు పూడి మీద పడిపోగా గనికార్మికుడొకడు మరణించాడని గనుల భద్రతా డైరెక్టరు జనరల్ కార్యాలయంవారు తెల్పారు.

గనుల భద్రతకు సంబంధించిన అధికారులు ప్రమాదస్థలానికి వెళ్లి ధర్యాప్తును ప్రారంభించారు.

రాయలసీమ ప్రణాళిక, అభివృద్ధిమండలి అధ్యక్షుడు శ్రీ కె. బి. నరసప్ప కడపలో ఇటీవల ప్రభుత్వ ఆంధ్ర బాలుర పాఠశాల ఉపాధ్యాయులకు అప్పులు ఇప్పటానికి సంబంధించిన చెక్కులను అందచేశారు.

మానవతాదృష్టి: పోలీసు అధికారులకు డి.ఐ.జి. హితవు

(స్వకీయ నిలేఖరి)

కరీంనగర్, ఫిబ్రవరి 6: ద్వేషపూరిత మైన కళ్లకు సత్యం కనిపించదనీ, కాబట్టి ప్రాసిక్యూషన్ నిర్వహించే అధికారులు, దర్యాప్తు జరిపే అధికారులు, నీ అభియోగాన్ని అంటూ శిక్షకు సిఫార్సు చేసేముందు సత్యాన్ని అన్వేషించటానికి తీక్ష్ణత కృషి చేయాలనీ వరంగల్ పోలీస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ టి. పాన్నయ్య, 'కేస్‌లా' గురించిన ఒక సైక్లోస్టైల్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తూ సందేశం యిచ్చారు. పోలీస్ అధికారులకు ఉపయుక్తమైన యీ పుస్తకాన్ని కరీంనగర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ సచ్చిదానందరావు సంకలనం చేశారు.

జిల్లా పరిషత్ హాలులో యీ సందర్భంలో ఏర్పాటు చేయబడిన సమావేశంలో ప్రసంగిస్తూ, తెలుగులో యీ విధమైన పుస్తకం వెలువడటం యిదే మొదటిసారి అని శ్రీ సాన్నయ్య తెలియజేశారు. అధికారికి మానవతాదృష్టి అవసరమనీ, అందరు సమస్యలు లోతుగా పరిశీలించి, నిజాయితీగలవారుగా పుండాలన్నారు. న్యాయాన్ని, శాంతి భద్రతలను కాపాడటానికి అందరూ సమన్వయపూర్వకంగా పని చేయగల పద్ధతి రూపొందింపబడాలని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ సూచించారు. ఇందుకే పోలీసు శాఖ ఉద్దేశించబడినదన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ సచ్చిదానందరావు ఆరంభంలో యీ పుస్తకంలోని ముఖ్యమైన అంశాలను వివరించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ శ్రీ జి. నిరంజన్‌రావు మాట్లాడుతూ, యిలాంటి ఉపయుక్తమైన పుస్తకాన్ని సంకలనం చేసినందుకు శ్రీ సచ్చిదానందరావును అభినందించారు.

కరీంనగర్ జిల్లా, జిల్లా అధ్యక్షుడు శ్రీ వి. శ్రీనివాసరావు గారూ ప్రసంగించారు.

కరీంనగర్ పోలీస్ సూపరింటెండెంటు శ్రీ గజారావ్ వందన సమర్పణ చేశారు.

నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం కప్పు కూలి 5 గురి మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 7: ఇక్కడ నిర్మాణంలో ఉన్న ఒక ఆడిటోరియం కప్పు కూలి నలుగురు మరణించారు. మరో 67 మంది గాయపడ్డారు.

సిట్టర్గను నిర్మాణం చేయడానికి సంబంధించి పని జరుగుతున్నప్పుడు ఈ ప్రమాదం జరిగిందని జిల్లా మేజిస్ట్రేటు శ్రీ పి.వి. ఏ అన్నారీ తెల్పారు.

గాయపడినవారిలో పద్నాలుగుగురి మంది ఆస్పత్రి నుండి ఇళ్లకు వెళ్లిపోయారు. మిగిలినవారికి చికిత్స కొనసాగుతున్నది. వీరంతా కార్మికులు.

సమాచారమంత్రి శ్రీ పి. జి. తివారి మరణించిన కుటుంబాలకు తమ సానుభూతిని తెలియజేశారు.

మరాకనమ్మశక్యం కానిది.కాని- నిజం!

జపాన్ మోడల్ 2 బ్యాండ్ల ట్రాన్సిస్టరు

ఎల్లోరా పైలెట్

రు. 129/- మాత్రమే

SUVARNA

మిగతావివరములకు దయచేసి మీఊరిలో అధికారముపొందిన ఎల్లోరా పైలెట్ డీలర్‌ను సంప్రదించి ఎల్లోరా పైలెట్ రేడియోను సందేహములేకుండా కొనండి.....

పన్నులతో సహా లేదా కనీసం రు. 9.50 లు లేదా రు. 7.50 మాత్రమే

డిస్ట్రిబ్యూటర్లు: యునైటెడ్ ఎలక్ట్రానిక్స్, పుకాశంరోడ్డు, విజయవాడ-520002. ఫోన్: 77823.

కర్నాటక రాష్ట్రం లాటరీ

మేన డ్రా 4-3-1976

రు.4,50,000లు విలువచేసే 5646 ఆశ్చర్యకరమైన నగదు బహుమతులు.

2 ప్రథమ బహుమతులు రు.1,00,000 4 కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు.2,000

2 ద్వితీయ బహుమతులు రు.10,000 4 కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు.1,200

2 తృతీయ బహుమతులు రు.5,000 4 కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు.800

14 చతుర్థ బహుమతులు రు.1,000 28 కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు.200

79 వ డ్రా బహుమతిని గెలుచుకున్న టిక్కెట్లకు ముందూ, వెనుకగల అన్ని నెంబర్లకు కన్సోలేషన్ బహుమతులు

42 పంచమ బహుమతులు రు.500 84 కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు.80

420 షష్ఠమ బహుమతులు రు.100 840 కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు.20

1400 సప్తమ బహుమతులు రు.50 2800 కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు.10

అలా సెల్లింగ్ ఏజన్సీ మైసూర్ పేపర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ బెంగుళూరు-560052

MCA-1401

మీ అభిమాన పానీయము యిప్పుడు అన్ని పట్టణములందు లభిస్తున్నది

RAOJI'S PRODUCTS — QUALITY SOFT DRINK — fine

ENJOY Jim Cola FRESH FLAVOUR Gold-Star

తాగండి జిమ్‌కోలా గోల్డ్‌స్టార్

RAOJI'S FAMOUS INDUSTRIE SARANGPUR NIZAMABAD • A.P.

చస్‌నాలా సహాయ నిధికి విరివిగా విరాళా లిచ్చి బాధిత కుటుంబాల పునరావాసంలో తోడ్పడండి

(విరాళాలకు ఆదాయం పన్ను రియాయతీ ఉంటుంది)

మీ విరాళాలను /కాస్ట్ చెక్కు ద్వారా వీరికి పంపండి.

శ్రీ యస్. యస్. ఆచార్య,
జాయింట్ సెక్రటరీ,
మినిస్ట్రీ ఆఫ్ స్టీల్ అండ్ మైన్స్
ఉద్యోగ భవన్,
న్యూఢిల్లీ.

(బీహార్ ముఖ్యమంత్రి, ఉక్కు /గనుల కేంద్ర మంత్రి సంయుక్తంగా జారీ చేసిన విజ్ఞప్తి)

davp 75/609

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Eastern Lane, Lyderabad-29. Editor S. Radhakrishna, Phones: 36992, 35867.



కాంగ్రెస్‌లో బహిష్కృతులకు పునఃప్రవేశం ఉండదు: రాయ్

భువనేశ్వర్, ఫిబ్రవరి 7: ఒరిస్సా, పశ్చిమ బెంగాల్‌కు సంబంధించి కాంగ్రెస్ నుండి బహిష్కరింపబడిన వారుమరల తిరిగి పార్టీలోకి చేర్చుకునే ప్రసక్తి లేనేలేదనీ, కార్యకర్తలు మాత్రం ఆయా సందర్భాలు ఉదితమైనప్పుడు ప్రకటనకై తిరిగి పార్టీలోకి చేర్చుకునే విషయం పరిశీలించ బడవచ్చని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రాయ్ అన్నారు.

కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఉదయ్ పంత్ సూర్యనారాయణ పాల్గొంటూ శ్రీ రాయ్ ఒరిస్సా పార్టీ నాయకత్వంలో మార్పుకావాలని పని పడంతులను ఖండించారు. శ్రీమతి నందిని శతపథి ముఖ్యమంత్రిగా కొనసాగగలరని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో నేరేవారు ప్రజలకు సేవ చేయారి గాని రాజకీయ పరిణామంకు పూనుకోరని ఆయన హెచ్చరించారు.

భువనానికి అంచనంగా ప్రారంభోత్సవం జరిపిన శ్రీమతి శతపథి పార్టీ కార్యకర్తలు రాష్ట్ర దారిద్ర్యానికి కారణమైన అవకాశవాద రాజకీయాలకు స్వస్తి చెప్పాలన్నారు. 20 అంశాల కార్యక్రమం అమలుకు తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల ఒరిస్సాలో దారిద్ర్యం తప్పక తొలగి పోగలదన్నారు.

పేద హరిజనులకు నివేశన స్థలాల పంపిణీ

పర్లాకొండ, ఫిబ్రవరి 6: ఈ తాలూకా చిన్నపల్లి గ్రామములో హరిజనులకు 20 నివేశన స్థలములు పట్టాలను పగిడిరాలు ప్రెసిడెంట్ శ్రీ తారిరెడ్డి అధ్యక్షతన గ్రామ ముఖులు శ్రీ పి. హనుమంతరెడ్డి పంపిణీ చేశారు. తాలూకా పర్యేయరు శ్రీ లక్ష్మణరావు పంచాయతీ సమర్పణ చేశారు.

ఉపాధ్యాయునికి సన్మానము

పుట్టపాలెంపాడు గ్రామములో ప్రధాన పాఠశాలలో శ్రీ టి. పాలుల్లయ్య కొద్ది మాసాలు పంచాయితీకి బదిలీ అయ్యారు. వారికి వీడ్కోలు సందర్భములో గ్రామ పంచాయితీ సర్పంచ్ కె. హనుమంతరెడ్డి రు. 116 లోక్కపుణ్యం, తదితర ప్రముఖులు శ్రీ పి. కిష్టారెడ్డి, శ్రీ కె. పాలుశిరెడ్డి బహుమతులు ఒసంగి సన్మానించి పంపారు.

మార్కెటుయార్డ్ ప్రారంభోత్సవం

అనంతపురం, ఫిబ్రవరి 6: కదిరి గ్రామములో వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయమునకు మార్కెటింగు సహకారయాంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ యిటీవల ప్రారంభోత్సవము జరిపారు.

మార్కెటింగ్‌లోని సామర్థ్యము కమిటీవారి సమర్థతపై ఆధారపడియుంటుందని మంత్రి అన్నారు. శ్రీ ఎ. నీరప్ప (ఎం.ఎల్.ఏ.) ప్రభుత్వ ప్రధాన సంచాలక్ సభకు అధ్యక్షత వహించి, మార్కెటింగ్ యార్డులో భవనాలు, గిడ్డంగులు నిర్మించడం తమ కమిటీ మూలంగా జరిగిన దన్నారు.

మార్కెటింగ్ వ్యవస్థ రైతులు, వ్యాపారస్థులు ఉభయులకు న్యాయం సమకూర్చునని సంఘం వర్తకులకు ఋణ సహాయం చేసే విషయాలు యోచించాలనీ వర్తక సంఘం తరపున జి. సత్యనారాయణ అన్నారు. శ్రీ డి. శెడ్డెప్పరెడ్డి వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

పరన మందిరం ప్రారంభోత్సవం

అనంతపురం, ఫిబ్రవరి 7: కూడేరుమండల పరిషత్ సమితి కక్కలపల్లి గ్రామములో సమితి రు. 5,000 లతో నిర్మించిన పటన మందిరానికి మునిసిపల్ శాఖామంత్రి శ్రీ చల్లా సుబ్బరాయుడు యిటీవల ప్రారంభోత్సవము చేశారు. భూమిలేని పేదలకు యిండ్ల పట్టాలు బహూకరించారు. యింతకుముందు పేరనంతపురం ప్రభుత్వ కళాశాల విద్యార్థులు, విద్యార్థినులు శ్రమదానం చేశారు. ఈ గ్రామమున రోడ్డు నిర్మాణము, వ్యవసాయమున కుపయోగపడు బావి త్రవ్వకం పుద్దులకు వృద్ధాప్య పింఛన్లు, కప్పుకోవడానికి దుప్పట్లు, స్వంత డబ్బులో కొని యివ్వదాన్ని మంత్రి తెలుసుకొని ఆనందించారు.

సభలో జిల్లా కలెక్టరు శ్రీ చక్రవర్తి ప్రిన్సిపల్ సుదర్శనం, ఎస్. ఎస్. ఎస్. అధికారి శ్రీ కృష్ణయ్య, బి. డి. వో. రామమూర్తి పాల్గొన్నారు. (స్వ. వి.)